ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
The Bombay Andhra Mahasabha & Gymkhana

జనవరి 2010

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల ..

# దర్పణం

సభ్యులందరికీ
నూతన సంవత్సర మరియు సంక్రాంతి
**శుభాకాంక్షలు**



## మహాసభలో జరగబోయే కార్యక్రమాలు

తేది 10-01-2010 ఆదివారము, ఉ॥ 9.00 నుండి



### How to Achieve 90% & above ...

An Educational Seminar In Association with PGSA
For Students of Std. 10th, 12th and above

తేది 26-01-2010 మంగళవారము, ఉ॥ 10.00 నుండి



### గణతంత్ర దినోత్సవ వేడుకలు

### Republic Day Celebrations

Flag Hoisting . Patriotic Speeches . Cultural Programmes
Followed by Lunch

## మహిళాశాఖ కార్యక్రమాలు

తేది 7-01-2010 గురువారము, మ॥ 2.30 నుండి 5.00 గంటలకు.




### 'స్వాగతం 2010' 'Welcome 2010'

Variety entertainment programme
with Games, Housie, Orchestra, Dances etc...

తేది 9-01-2010 శనివారము, సా॥ 6.30 నుండి

**డా॥ వడ్డెపల్లి కృష్ణ తో** కవితా గోష్ఠి మరియు కమెడీకింగ్ **వేణు** గారి హాస్య వల్లరి

An Interaction with Dr. Vaddepalli Krishna & with Comedy king Venu's mimicry



తేది 17-01-2010 ఆదివారము, సా॥ 6.30 నుండి

### విహార యాత్ర - సూరజ్ వాటర్ పార్కు

Picnic to **Suraj Water Park**



తేది 20-01-2010 బుధవారము, మ॥ 2.30 నుండి 5.00ల వరకు

### 'సంక్రాంతి సుగంధాలు'

శ్రీమతి జయ విఠల్ గారి పేరున పసుపు కుంకుమ వితరణ, ముగ్గుల పోటీలు రంగు రంగుల పువ్వులతో పులమాలలు కట్టే పోటీలో
పాల్గొన దలచిన వారు 18-10-2010 వరకు మహిళాశాఖ అధ్యక్షురాలు / కార్యదర్శిని సంప్రదించ గలరు.

తేది 1,2, ఫిబ్రవరి, 2010. సోమ, మంగళవారము, మ॥ 2.30 నుండి 5.00ల వరకు

### ఆటల పోటీలు రమ్మి, అష్టాచెమ్మా, క్యారమ్ **Sports to Mahilasakha,**

గమనిక - కనీసం ఆరుగురు క్రీడాకారులు పాల్గొంటేనే పైన తెలుపబడిన ఆటలు నిర్వహింపబడును.
పాల్గొన దలచిన వారు 30-01-2010 వరకు మహిళాశాఖ అధ్యక్షురాలు / కార్యదర్శిని సంప్రదించ గలరు

# సభ్యులందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

## TRUSTEES

**T. Bhumeshwar**
Chairman : BOT

**L. V. Rao**
Secretary : BOT

**B.H. Rammurthy**
BOT Member

**Vinayaka Rama Rao**
BOT Member

**Dr. V. Chandrashekar**
BOT Member

**Sanku Sudhakar**
BOT Member

## COMMITTEE MEMBERS

**Dr. G. Harikishan**
President

**Bhoga Sahadev**
General Secretary

**Y. Rajendra Prasad**
Vice President - Admin.

**Vemula Manohar**
Public Relation Officer

**Anumalla Ramesh**
Vice President - Lit. & Gym.

**A.V. Nageshwar Rao**
Vice President - Cultural

**Yeligeti Rajkumar**
Treasurer

**Dyavarshetty Gangadhar**
Joint Secretary - Admin.

**Rapelli Parmeshwar**
Joint Secretary - Lit. & Gym.

**B. Lalita**
Joint Secretary - Cultural

**Dasha Chandrashekar**
Committee Member

**Dr. P. Vijayasaradhi**
Committee Member

**Pillamarapu Gangadhar**
Committee Member

**Bingi Satyanarayana**
Committee Member

**Gujjula Shankar**
Committee Member

**Guntuka Parshuram**
Committee Member

**Vasala Shrihari**
Committee Member

**Shekelli Ramulu**
Committee Member

**Badugu Vishwanath**
Co-opted Member

**Gajjala Praveen**
Co-opted Member

## MAHILA SAKHA MEMBERS

**Susarla Vani Rao**
President

**P. Bharata Lakshmi**
Secretary

**K. Varalakshmi**
Vice President

**M. Meghamala**
Jt. Secretary

**G. Prabha Rao**
Committee Member

**Jayalakshmi Sharma**
Committee Member

**G.Balamani**
Committee Member

**P. Vijaya Rao**
Committee Member

**T. Aparajita**
Committee Member

**T. Karunashri**
Committee Member

**G. Shobha**
Committee Member

**E. Vijaya Lakshmi**
Committee Member

**Pillamarapu Padma**
Co-opted member

**Sangeveni Vijaya**
Co-opted member

**Somal Lata**
Special Invitee

**A. S. Sujatha**
Special Invitee

# సభ్యులందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి

## శుభాకాంక్షలు


## TRUSTEES

| | | |
|---|---|---|
| **T. Bhumeshwar**<br>Chairman : BOT | **L. V. Rao**<br>Secretary : BOT | **B.H. Rammurthy**<br>BOT Member |
| **Vinayaka Rama Rao**<br>BOT Member | **Dr. V. Chandrashekar**<br>BOT Member | **Sanku Sudhakar**<br>BOT Member |

## COMMITTEE MEMBERS

| | | | |
|---|---|---|---|
| **Dr. G. Harikishan**<br>President | **Bhoga Sahadev**<br>General Secretary | **Y. Rajendra Prasad**<br>Vice President - Admin. | **Vemula Manohar**<br>Public Relation Officer |
| **Anumalla Ramesh**<br>Vice President - Lit. & Gym. | **A.V. Nageshwar Rao**<br>Vice President - Cultural | **Yeligeti Rajkumar**<br>Treasurer | **Dyavarshetty Gangadhar**<br>Joint Secretary - Admin. |
| **Rapelli Parmeshwar**<br>Joint Secretary - Lit. & Gym. | **B. Lalita**<br>Joint Secretary - Cultural | **Dasha Chandrashekar**<br>Committee Member | **Dr. P. Vijayasaradhi**<br>Committee Member |
| **Pillamarapu Gangadhar**<br>Committee Member | **Bingi Satyanarayana**<br>Committee Member | **Gujjula Shankar**<br>Committee Member | **Guntuka Parshuram**<br>Committee Member |
| **Vasala Shrihari**<br>Committee Member | **Shekelli Ramulu**<br>Committee Member | **Badugu Vishwanath**<br>Co-opted Member | **Gajjala Praveen**<br>Co-opted Member |

## MAHILA SAKHA MEMBERS

| | | | |
|---|---|---|---|
| **Susarla Vani Rao**<br>President | **P. Bharata Lakshmi**<br>Secretary | **K. Varalakshmi**<br>Vice President | **M. Meghamala**<br>Jt. Secretary |
| **G. Prabha Rao**<br>Committee Member | **Jayalakshmi Sharma**<br>Committee Member | **G.Balamani**<br>Committee Member | **P. Vijaya Rao**<br>Committee Member |
| **T. Aparajita**<br>Committee Member | **T. Karunashri**<br>Committee Member | **G. Shobha**<br>Committee Member | **E. Vijaya Lakshmi**<br>Committee Member |
| **Pillamarapu Padma**<br>Co-opted member | **Sangeveni Vijaya**<br>Co-opted member | **Somal Lata**<br>Special Invitee | **A. S. Sujatha**<br>Special Invitee |

# మహాసభలో జరగబోయే కార్యక్రమాలు

### తేది 7-1-2010, గురువారం, మ॥ 2.00 గం॥లకు మహిళా శాఖ తరఫున "స్వాగతం 2010"

2009 సంవత్సరానికి టాటా... చెబుతూ – 2010 సంవత్సరానికి స్వాగతం పలుకుదాం... రు కార్యక్రమంలో విజ్ఞానంతో పాటు, వినోదం హౌజీ, స్థానికులచే గనలహరి, ప్రత్యేకంగా 'ఎగ్‌లెస్ కేక్' తయారు చేసే విధానాన్ని కూడ తెలుసుకోవచ్చు.. ఇట్టి ఆనందకరమైన కార్యక్రమానికి అందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయ వలసిందిగా మహిళా శాఖ వారు కోరుతున్నారు

### తేది 9-1-2010, శనివారం, సా॥ 6.00 గం॥లకు "వద్దేపల్లితో కవితా గోష్ఠి" మరియు కవి సమ్మేళనం

డా॥ వద్దేపల్లి కృష్ణ గారికి ఆత్మీయ సన్మానము మరియు 'సంక్రాంతి కవి సమ్మేళనము'. సాహితీ ప్రియులందరు ఇట్టి కవి సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి...

దీనికి ముందు....తెలుగు కామెడి యాక్టర్ "వేణు" బృందంచే వినోద కార్యక్రమం. చలన చిత్రాలు 'జై', 'కింగ్', 'కంత్రి', 'అతిథి', 'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం', 'మున్నా', 'జగడం', 'రణం' మొ॥ హిట్ చిత్రాల్లో తన మిమిక్రితో ఉర్రూతలూగించిన యువకెరటం 'జై' తో సినీరంగానికి పరిచయమైన 'జైవేణు' సిరిసిల్ల నుండి సిని రంగంలో తన కామెడీతో ఊపెస్తున్న వేణు గారి హాస్యవల్లరీలో పాల్గొని తెలుగు తనాన్ని తెలుగు వెలుగుల్ని ఆనందంగా కలిసి పంచుకుందాం.

### తేది 10-1-2010, ఆదివారం, ఉ॥ 9.00 గం॥ల నుండి "విజ్ఞాన పీఠం"

ఆంధ్ర మహాసభ మరియు పిజిఎస్ఎ సంయుక్తంగా నిర్వహిస్తున్న విజ్ఞాన పీఠంలో 10, 12 మరియు ఆపై తరగతి విద్యార్థులకు మెరిట్‌లో ర్యాంకు అనగా 90% పైగా మార్కులు ఎలా సాధించాలి.... అనే అంశంపై సదస్సులు జరుగును. కావున విద్యార్థి / విద్యార్థినీలు అధిక సంఖ్యలో ఉదయం 9 గంటల నుండి హాజరై వివిధ నిష్ణాతుల ద్వారా ఇచ్చే మార్గదర్శనాన్ని సద్వినియోగించుకోవలెననీ మనవి.

### తేది 16-1-2010, శనివారం, మ॥ 3.00 గం॥ల నుండి "వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలు"

8,9,10 వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన (Essay Writing competition) మరియు వక్తృత్వ (Elocution competition) పోటీలు మహాసభ ద్వారా నిర్వహింపబడును. ఆసక్తి గల విద్యార్థులు తేది 14-01-2010 లోపున మహాసభ కార్యాలయంలో సంప్రదించగలరు. (విషయముల కోరకు పేజీ నం. 21 )

### తేది 17-1-2010, ఆదివారం, ఉ॥ 7.00 గం॥లకు మహిళా శాఖ అధ్వర్యంలో "విహార యాత్ర"

మహిళా శాఖ అధ్వర్యంలో విహార యాత్ర – సూరజ్ వాటర్ పార్కు (వివరాలు 4,5వ పేజీలో చూడగలరు.)

### తేది 20-1-2010, బుధవారం, మ॥ 2.30 గం॥ నుండి సా॥ 5 గంటల వరకు "సంక్రాంత్రి సుగంధాలు"


శ్రీమతి జయ విఠల్ గారి పేరున పసుపు కుంకుమ వితరణ, ముగ్గుల పోటీలు, రంగు రంగుల పూలతో పూలమాలలు తయారు చేయడం మొ॥నవి. పాల్గొన దలచిన వారు 18-01-2010 వరకు మహిళా శాఖ అధ్యక్షురాలు / కార్యదర్శిని సంప్రదించ గలరు.

### తేది 26-1-2010, మంగళవారం, ఉ॥ 10.00 గం॥లకు "గణతంత్ర దినోత్సవ వేడుకలు"

ఉదయం 10 గంటలకు జండా వందనము మరియు 10.30 గం॥ నుండి విద్యార్థులకు బహుమతుల వితరణ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన దలచిన వారు మహాసభ కార్యాలయంలో సంప్రదించగలరు.

### తేది 1, 2-2-2010, సోమ, మంగళవారం, మ॥ 2.30 గం॥ నుండి మహిళ శాఖ వారి "ఆటల పోటీలు"

మహిళా శాఖా అధ్వర్యంలో ఆటల పోటీలు రమ్మీ, అష్టాట, క్యారం, మొదలగు పోటీలు ఉంటాయి పాల్గొన దలచిన వారు ఆంధ్ర మహాసభలో సంప్రదించ గలరు.



# మహిళా శాఖ వారి అధ్వర్యంలో
# విహార యాత్ర
# సూరజ్ వాటర్ పార్క్

***One day Picnic to***

# SURAJ WATER PARK

*Exciting Adventures in the Water !!!*

## Yes that's SURAJ WATER PARK...

The ultimate in family fun, located in a lush green surrounding which envelops the entire water park for your family & getting the best of the nature for you...

## Picnic to "SURAJ WATER PARK"

**on 17-01-2010 Sunday At Morning 7.00 A.M.**

Charges for Adults: Rs. 200/- and for Children: Rs. 175/-

(Includes Transport, Breakfast, Lunch, Water Park and All rides etc.)


తేది 17-01-2010 ఆదివారం, ఉ॥ 7.00 గం॥ లకు వన విహార యాత్ర


పెద్దలకు - రూ॥ 200/-, పిల్లలకు - రూ॥ 175/- మాత్రమే

**Last date for registration is 15-01-2010**

Members are requested to fill the entry form printed back side of this page.







# The Bombay Andhra Mahasabha & Gymkhana

## SURAJ WATER PARK PICNIC

### Entry Form

Name: ______________________________________________

Whether Life Member of BAMS? : Yes / No

If yes, Life Membership No.: ____________ No. of Persons : __________

**Details of the persons:**

| Sr. No. | Name | Age | Gender | Relation |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |

**Fees:**

**For Life Members & their family:**

(i.e. Life Member's dependants like Children, Parents, unmarried Brother/Sister etc.)

| Particulars | Early Bird Entry Fees Till 14.01.2010 | Entry Fees From 15.10.2010 |
|---|---|---|
| Adult | Rs.200.00 | Rs.250.00 |
| Child (between 3.1″ – 4″) | Rs.175.00 | Rs.225.00 |
| Child (below 3″) | Free | Free |

**For Others:**

| Particulars | Fees |
|---|---|
| Adult | Rs.450.00 |
| Child (between 3.1″ – 4″) | Rs.375.00 |
| Child (below 3″) | Free |

HIGH LIGHTS

- Fibre Cave
- Lazy River
- Pagoda Restaurant
- Rainbow Tower
- Harhar Gange
- Museum Of Locks
- Harhar Gange
- Shiv Ganga
- Wave Pool
- Crazy River
- RimZim Hall
- Labak Zabak Matak
- Suraj Gadh
- Sing Song- Ding Dong Slide

And Much Much More...........

**NOTE:** The fee includes traveling, entry fee at Sura, Water park, Breakfast, Lunch and Tea in the evening.

Swimming costumes are must..

______________________________

Signature of Member

# జరిగిన కార్యక్రమాల దర్పణం

## తేది 20-9-2009,ఆదివారం డా॥ బి.వి.పట్టాభిరామ్ గారి వ్యక్తిత్వ వికాస పాఠాలు



'వ్యక్తిత్వ వికాస పాఠాలు' అనే అంశంపై మహాసభలో ఆదివారము జరిగిన కార్యక్రమంలో కౌన్సిలింగ్‌లో నిష్ణాతుడైన ప్రముఖ సైకాలజిస్ట్ డా॥ బి.వి.పట్టాభిరామ్ గారు విద్యార్థులకు జీవితంలో లక్ష్యసాధనకు ఆత్మవిశ్వాసంతో ఎలా ముందుకు సాగాలి, ఇందుకు ఎలాంటి సాధన చేయాలి అనే అంశాలపై ప్రసంగించారు.

కార్యక్రమం ముందుగా డా॥ బి.వి.పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్, బి.ఓ.టి సభ్యుడు సంకు సుధాకర్, సాహిత్య మరియు క్రీడా విభాగ ఉపాధ్యక్షులు అనుమల్ల రమేష్, మహిళా శాఖ అధ్యక్షురాలు శ్రీమతి వాణి రావు గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 400 పైగా విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు ముంబాయి, భీవండీ వంటి దూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో చివరగా మహాసభ కార్యవర్గం డా॥ బి.వి.పట్టాభిరామ్ గారిని శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా తాము చాలా విషయాలు నేర్చుకున్నామన్నారు.



ముఖ్యంగా రాబోయె తరం వారికి, పిల్లల కు రోల్ మోడల్‌గా నిలుస్తాయని తెలియ జేశారు. మహాసభలో తల్లిదండ్రుల, విద్యార్థుల స్పందన చూసి మళ్లీ ఏదైన ఒక అంశంపై తప్పకుండా అవగాహన సదస్సులు పెడతామని




హామీఇచ్చారు. అధ్యక్షులు డా॥ హరికిషన్ గారు మాట్లాడుతూ పట్టాభిరామ్ గారి ప్రసంగానికి ముగ్ధులమయ్యామన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు సంకు సుదకర్ గారు ప్రసంగిస్తూ ఆంధ్ర మహాసభలో పట్టాభిరామ్ గారి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన చెప్పిన



సూత్రాల్ని అనుసరిస్తే జీవితంలో విజయం సాధించడం ఎంత సులభంగా ఉంటుందో ప్రతిఒక్కరు తెలుసుకోవాలన్నారు.

కార్యక్రమానికి పరిపాలన శాఖ ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ (బాబు) సంయుక్త కార్యదర్శి ద్వావరిశెట్టి గంగాధర్, రాపెల్లి పరమేశ్వర్, కోశాధికారి యెలిగేటి రాజ్‌కుమార్, డా॥ విజయసారథి, వాసాల శ్రీహరి (వంశీ), బింగి సత్యనారాయణ, పిల్లమారపు గంగాధర్, దాస చంద్రకాంత్, బడుగు విశ్వనాథ్, శెకెల్లి రాములు, మహిళ శాఖ కార్యదర్శి శ్రీమతి భారతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చివరిగా లిటరరీ మరియు జింఖాన ఉపాధ్యక్షులు అనుమల్ల రమేష్ గారు వందన సమర్పణ చేశారు.

## తేది 22-9-2009 ,మంగళవారం దసరా సరదాలు





దసరా "దేవీనవరాత్రులు" సందర్భంగా మహిళాశాఖ నిర్వహించిన "దసరా సరదాలు" కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సరదాగా సాగింది శ్రీమతి ప్రభారావు బార్బీ బొమ్మలతో తీర్చి దిద్దిన "సాయిచరితము" బొమ్మల కొలువు, వచ్చిన ప్రేక్షకులందర్నీ ఆకట్టుకుని, సాయి జీవితం కళ్ళకు కట్టినట్లుగా కనిపింప చేసింది.


ఎంతో వ్యయప్రయాసల కోర్చి చక్కని బొమ్మల కొలువుని



తీర్చి దిద్దిన శ్రీమతి ప్రభారావుకి మహిళాశాఖ తరపున మా కృతజ్ఞతాభివందనములు. అటుపిమ్మట వీనుల విందైన దేవీ సంకీర్తనావళి కార్యక్రమం జరిగింది.

పాడాలని ఆసక్తి, అభిలాష కలిగి, అనుభవం ఏ మాత్రమూ లేని వనితలందరూ కూడ శ్రీమతి ఎన్.సి. సీతాదేవి గారి సారధ్యంలో చక్కగా శిక్షణపొంది, భక్తి పారవశ్యంతో చక్కని భక్తి సంగీతాన్ని అందజేశారు. శ్రీమతి ఎన్.సి.సీతాదేవిగారు ఎంతో ఓర్పుతో నేర్పుతో, చక్కని సంగీత శిక్షణయిచ్చి, ఇరవై మందికిపైగా వనితలచే ఈ కార్యక్రమం నిర్వహించి, ప్రేక్షకుల మనసుల్ని పరవశింపచేశారు. వారికి మా హృదయపూర్వక నమస్సుమాంజలిని తెల్పుకుంటున్నాము. దేవీ సంకీర్తనావళి కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గాయనీమణు లందరికి మా అభినందనలు. ముందు ముందుగ మరింత ఉత్సాహంతో, యింకా ఎక్కువ మంది మహిళలు పాల్గొనాలని ఆశిస్తున్నాము. తదుపరి కీ॥శే॥ శ్రీమతి బొడ్డుపల్లి కమలాదేవి గారి పేరిట పసుపు కుంకుమలు, మహిళాశాఖ తరపునుండి చక్కని కానుకలు పంచటం జరిగింది.

కార్యక్రమాన్ని చూసి, ఫలహారములు సేవించి వచ్చిన మహిళలందరు ఎంతో సంతోషంగా తమ సంతృప్తిని వెల్లడించారు. కమిటీ మెంబర్లందరూ ఉత్సాహంగా తమ తమ బాధ్యతల్ని స్వీకరించి "దసరా సరదాలు" రక్తి కట్టించారు అందరికీ మా అభివందనములు.




ఇంటికొచ్చే పాడి పంటలు
కమ్మనైన పిండి వంటలు
చలికాచే భోగి మంటలు
సంతోషంగా కొత్త
జంటలు
ఏటేటా సంక్రాంతి
ఇంటింటా కొత్త కాంతి...



బండి లింబగిరి

అందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు

## తేది 10.10.2009 శనివారం రేలా. రేలా.. రే... జానపద గీతాల కార్యక్రమం




జనం నుంచి జనం కోసం పుట్టిన గీతాలు జానపదాలు. వాటిని వింటుంటే గాయకులతో పాటు మనకూ వారి అడుగులో అడుగు వేస్తూ, చేతులూపుతూ తన్మయత్వం పొందాలనిపిస్తోందని ప్రముఖ విద్యావేత్త, వెల్లింగ్‌కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, డీన్ శ్రీ పి.ఎస్ రావు




అన్నారు. మహాసభలో జరిగిన రేలా. రేలా.. రే... జానపద గీతాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, పి.ఎస్. రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్క జానపద గీతం హృదయాలను పులకరింపజేసి మనసు ఆనందలోకాలలో విహరింప జేసిందన్నారు.

కార్యక్రమానికి ముందుగా ముఖ్య అతిథి తోపాటు, అధ్యక్షుడు డా॥ జి. హరికిషన్, ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్, బి.ఓ.టి. చైర్మన్ తాటికొండ భూమేశ్వర్, మహిళా శాఖ అధ్యక్షురాలు శ్రీమతి వాణీరావు, గాయకుడు దామోదర గణపతిరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ఆరంభించారు.



జానపద గీతాలు వింటూ ప్రేక్షకులు గ్రామీణ వాతావరణంలో ఉన్న అనుభూతి పొందారు. 'అత్తా-అల్లుళ్ల సరసాలు' 'మందులోడా ఓరి మాయలోడా' 'అడవి తల్లికి దండాలో .. తల్లి అడవికి దండాలు' అంటూ ఎన్నో పల్లె పదాలు అలరించాయి. ప్రధాన గాయకుడు దామోదర గణపతి రావుతో బాటు సూరగం రామకృష్ణ ప్రసాద్, అరవ రమేష్ (డప్పు), నూకా తిరుపతి రావు, నద్దనూరి సతీష్ కుమార్, అలుగుసాని దానియేల్, మలమంటి ఏసుపాదం, మాస్టర్ నూకా ప్రణయ కుమార్, గాయనీమణులు రావుల అమృతాచారి, పెండ్యాల దేవయాని, స్థానిక కళాకారులు చుంచు మల్లేశం, గోగినేని ఉమామహేశ్వర రావు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చివరగా భోగ సహదేవ్ సహగాయకులతో పాడిన 'కోడి బాయె లచ్చమ్మ ది-కోడి పుంజు బోయె లచ్చమ్మది' ప్రేక్షకుల కరతాళ ధ్వనులందుకుంది. మహాసభ సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వర రావు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## మహిళా శాఖ ఆధ్వర్యంలో తేది 23.10.2009 శుక్రవారం తరాలు - అంతరాలు



అంతర్జాతీయ సీనియర్ సిటిజన్ల నెల సందర్భాన్ని పురస్కరించుకుని, ఆతరం వారిని, ఈ తరం వారిని కలుసుకుని ఒకే వేదికపై వారి అంతరంగాల్ని తెలుసుకునేందుకు మహిళాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం 'తరాలు - అంతరాలు' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ మాసం పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు పేర్కొన్నారు.

సీతాదేవి ఆలపించిన ప్రార్థనా గీతాలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'వివాహ జీవితం' అనే అంశంపై నాటి తరం, నేటి తరం ఇరువురు తమ అభిప్రాయాలను, అనుభవాలను పంచుకున్నారు. నాటి సామెతలు, ప్రశ్నావళి, తదితర అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 70 ఏళ్ల పైబడిన మహిళలను మహిళా శాఖ సభ్యులు సుసర్ల వాణీరావు, భారత లక్ష్మీ పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

## తేది 24 - 25.10.2009 శనివారం - ఆదివారం 'క్యారమ్ పోటీలు'




ఆంధ్ర మహాసభలో రెండు రోజుల పాటు ఇంటర్ సిటీ క్యారమ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సుమారు 30 మంది పురుషులు, ఎనిమిది మంది మహిళలు పాల్గొన్నారు. పురుషుల డబుల్స్‌లో బొజ్జ నిలేశ్, రేపాకు రమేష్ మొదటి బహుమతిని, మ్యాకల వెంకటేష్, సోమల్ వివేక్‌లు రెండో బహుమతి గెలుచుకున్నారు. సింగిల్స్‌లో మొదటి బహుమతిని శ్రీమల్ బాబులాల్, రెండవ బహుమతిని దీపక్ గెలుచుకున్నారు.

మహిళల సింగిల్స్‌లో అంజలి సంగం, శారద శాస్త్రి బహుమతులు గెలుచుకున్నారు. 11 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో రాహుల్ పిసే మొదటి బహుమతి, అనుమల్ల దినేష్ రెండో బహుమతి గెలుపొందారు. ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి జనార్దన్ సంగం సహకారంతో ఈ పోటీలు జరిగాయి. ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్, క్రీడా విభాగం ఉపాధ్యక్షుడు అనుమల్ల రమేష్, ఉపాధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి యెలిగేటి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


**Abhinaya Institue of Dance (Regd.)**



Guru Shri. Mohan & Guru Smt. Radha Mohan
Directors



**BHARATNATYAM DANCE CLASSES**

Good opportunity to learn dance for the people above the age of 40 years. Special batches will be conducted for then

**Tel.: 022 - 28347460 / 20331768. Mob.: 9323238870 / 9757124466**


**Venue Branches**

Dadar (E) : The Bombay Andhra Mahasabha & Gymkhana, Dadar (East)


Andheri (E) : Green field society, A 3/16, 1st Floor, J.V. Link Road, Andheri (E), Mumbai - 400 093


Advt.

# తేది 1.11.2009 ఆదివారం 'ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ వేడుకలు'



ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంతో పాటు ఆంధ్ర మహాసభ స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా








ముంబాయి కూచిపూడి కళాకేంద్రానికి చెందిన గురువు శ్రీ రామచంద్ర మూర్తి దర్శకత్వంలో విద్యార్థులు ప్రదర్శించిన 'అర్ధనారీశ్వరం' 'భామా కలాపం' నృత్య ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు శ్రీ ఎ.వి. నాగేశ్వరరావు అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

మహాసభ అధ్యక్షుడు డా॥ జి.హరికిషన్ ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్, కార్యక్రమానికి హాజరయిన ముఖ్య అతిథి శ్రీ పి.ఆర్.రావ్, గౌరవ అతిథి మరియు ముంబయి కూచిపూడి కళాకేంద్రం అధ్యక్షురాలు శ్రీమతి రాజ్యలక్ష్మి పాపారావు, గురువు శ్రీ రామచంద్రమూర్తి, కూచిపూడి కళా కేంద్రం కార్యదర్శి శ్రీ జి.ఎమ్.శర్మ, బి.ఓ.టి. కార్యదర్శి శ్రీ ఎల్.వి.రావు వేదికను అలంకరించారు. "తెలుగు జాతి మనది - నిండుగ వెలుగు జాతి మనది, అనే గేయం పాడుతూ తెలుగు భాషను కాపాడుకోవడానికి ప్రతి తెలుగువారందరూ నడుం బిగించాలని చెప్పారు.

ఇదే రోజు 'ఆంధ్ర మహాసభ సంస్థాపక దినము' జరుపుతూ 76 వసంతాలు నిండి 77 లోకి అడుగు పెట్టినట్లు కరతాళ ధ్వనుల మధ్య తెలిపారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ అన్న కవితలోని తీయ తేనియ పదాలను వినడం, పలకడం మనం చేసుకున్న అదృష్టం అంటూ రాజ్యలక్ష్మి పాపారావు చెప్పారు. మహాసభ అభివృద్ధికి కృషిచేసిన మాజీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి రమేష్‌బాబు, మూల సిద్ధారెడ్డి, అంబిల్ల జనార్ధన్, ఏ.వి.రావులను ఈ సందర్భంగా సన్మానించారు. ముఖ్యఅతిథి పి.ఆర్.రావు తమ నాట్యప్రతిభతో అలరించిన కూచిపూడి కళాకేంద్రం కళాకారులకు అభినందనలు తెలుపుతూ కళాకేంద్రానికి రూ. 10 వేలు విరాళం అందజేశారు. మహాసభ తరపున ఎం. శ్రీరామచంద్రమూర్తి (నట్టువాంగం) విద్వాన్ బి. ఉమాశంకర్, కనక దుర్గ (గాత్రం), వి. ఎస్. ఆర్. ఆంజనేయులు (వయోలిన్), ఎల్.ఎస్.సూర్యకాంతిలాల్, ఎం.విజయ్‌కుమార్ (మృదంగం), నృత్య కళాకారులు, వి. సత్యవతి శ్రీనివాసన్, రమేష్ కోలి, ప్రియ, అపర్ణ, లావణ్య, అఖిల, శ్వేతలను తగురీతిన సత్కరించారు. గతనెల మహాసభలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. వ్యాఖ్యాతగా అనుమల్ల రమేష్ వ్యవహరించారు. పరిపాలన శాఖ ఉపాధ్యక్షులు శ్రీ వై.వి. రాజేంద్రప్రసాద్‌తో పాటు, కోశాధికారి యెలిగేటి రాజ్‌కుమార్, ద్యావరిశెట్టి గంగాధర్, రాపెల్లి పరమేశ్వర్, దాస చంద్రకాంత్, పిల్లమారపు గంగాధర్, వాసాల శ్రీహరి, గుంటుక పరశురాం, బింగి సత్యనారాయణ, బడుగు విశ్వనాథ్, గుజ్జుల శంకర్, శెకెల్లి



## మహిళా శాఖ వారి అధ్వర్యంలో తేది 15.11.2009 ఆదివారం "భావిభారత్"

ఆంధ్ర మహాసభలో 'భావి భారత్' 'చిన్నారుల ప్రతిభకు చిరువేదిక' అనే ఈ కార్యక్రమాన్ని బాలలదినోత్సవ సందర్భంగా నవంబరు 21 వ తేదిన మహిళా శాఖ వారు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి వివిధరకాల ఆటలపోటీలతో పాటు ఫ్యాన్సీడ్రస్సు, పాటల, ఆటలు, నృత్యాలు మొదలగునవి జరిగినవి. చిరంజీవి టి. సోమ సూరజ్ అబ్బాయి – అమ్మాయిగా వేసిన విచిత్ర వేషధారణ, చిరంజీవి నయూషా వేసిన జపాను బేబీ వేషం, చిరంజీవి పొన్నూరి అమోల్ రింగుతో చేసిన విన్యాసం ప్రేక్షకులను ఆకట్టుకుంది.



'అభినయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డాన్స్' డైరెక్టరు, ప్రముఖ నాట్యాచారిణి శ్రీమతి రాధామోహన్ శిష్యురాళ్ళు వివిధ అంశాలతో కూడిన భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. అనేక సంగీత పోటీలలో పాల్గొని, గెలుపొంది



ప్రశంసలు పొందిన చిరంజీవి 'వంశీ' తన గానామృతంతో ప్రేక్షకులకు వీనుల విందు చేశాడు. పోటీలకతీతంగా ప్రతిఒక్కరిని ప్రోత్సహించే వుద్దేశ్యంలో, కార్యక్రమానికి వచ్చి, పాల్గొన్న పిల్లలందరికీ బహుమతులు అందచేశారు.

చివరగా చిరంజీవి పొన్నూరి అమోల్, కేసియో పైన వినిపించిన 'జనగనమణ' గేయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంతో వుత్సాహంగా చిన్నారులందరూ పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన ప్రేక్షకులందరికి అధ్యక్షురాలు ఎస్. వాణీరావు, కార్యదర్శి పి. భారతలక్ష్మి దన్యవాదాలు తెలిపారు

## అభినందనలు


ఆంధ్రమహాసభ జీవిత సభ్యులు, ప్రముఖ రచయిత **సంగెవేని రవీంద్రకు** ఇటీవలే రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించినందుకు మహాసభ తరఫున ఆయనకు అభినందనలు అందిస్తున్నాం.

ఢిల్లీలోని **'బాబాసాహెబ్ డా. అంబేద్కర్ సాహిత్య అకాడెమీ నేషనల్‌ఫెలోషిప్-2009'** కోసం సంగెవేని రవీంద్రను ఎంపిక చేసినట్లుగా ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు డా. సుమనాక్షర్ ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్యంలో ముఖ్యంగా బడుగుజీవుల కోసం సాహితీసృజన చే న వివిధ భాషలకు చెందిన రచయితలకు ప్రతి సంవత్సరం ఈ అవార్డు ప్రతటిస్తామనీ ఆయన అందులో పేర్కొన్నారు. ఓ అవార్డు ముంబైలో ఇద్దరు తెలుగు రచయితలకు లభించడం తెలుగువారందరికీ గర్వకారణం.

అంతేగాకుండా నవంబర్‌లో **'నిర్భయ్‌పథిక్'** హిందీ దినపత్రిక రజతోత్సవ సందర్భంగా ప్రముఖ సామాజిక సంస్థలైన **'సావధాన్, నవచింతన్'** లు సంయుక్తంగా నిర్వహించిన బహుభాషాకవిసమ్మేళనంలో సంగెవేని రవీంద్రకు **'కవిరత్న'** పురస్కారాన్ని ప్రముఖ పాత్రికేయులు అశ్వినీకుమార్ మిశ్రా అందచేశారు. ఈ అవార్డు గతంలో మరో ముంబై తెలుగు రచయిత అంబల్ల జనార్ధన్‌కు కూడా లభించింది.

రెండు అవార్డులను అందుకున్న సంగెవేని రవీంద్ర ముమ్ముందు మరోన్నో ఉత్తమ రచనలు చేసి ముంబై తెలుగు వారి కీర్తిని ఇనుమడింపచేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు అభినందనలు అందిస్తున్నాం.

# తేది 5.12.2009 శనివారం 'పద్మశ్రీ ఘంటసాల జయంతి ఉత్సవాలు'



పద్మశ్రీ ఘంటసాల జయంతి ఉత్సవాలు శనివారము, తేది 5, డిసెంబర్ సాయంత్రం ఆంధ్రమహాసభ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. "అమర గాయకుడు ఘంటసాల స్వరం తెలుగు ప్రజలకు లభించిన అపురూప వరమని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ ఆంజనేయ ప్రసాద్ తెలిపారు నవరస భరితమైన ఘంటసాల పాటలు వింటుంటే మనసు ఆనంద డోలికల్లో విహరిస్తూ గతంలోకి వెళ్లి పోయిందని అన్నారు.

దశాబ్దాలు గడిచినా ఘంటసాల పాడిన పాటలు కోట్లాది మంది తెలుగు వారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోవడం హర్షణీయమన్నారు. తెలుగు వారికే సొంతమైన పద్యాలు, ఘంటసాల భగవద్గీత వింటుంటే హృదయం పులకించి పోతుం దన్నారు. ఈ సందర్భంగా ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.



శనివారం సాయంత్రం మహాసభ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలలో ఘంటసాల కుమారుడు రత్నకుమార్,



హైదరాబాద్‌కు చెందిన డి.ఎ.మిత్ర బృందం గానలహరి ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకుంది. 'శుక్లాంబరధరం-విష్ణుం శశివర్ణం' శ్లోకంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఘంటసాల పాడిన మధురమైన, మరపురాని అనేక పాటలు డి.ఎ.మిత్ర, బి. వినోద్‌బాబు, రాము, పావని, గిరిజా అగస్తేశ్వర్ తదితరులు ఆలపించారు. ఘంటసాల తనయుడు రత్నకుమార్ దేవదాసులోని పాటలు, ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి (దేవత), పాడుతా తీయగా చల్లగా (మూగమనసులు) పాటలతో ప్రేక్షకులను అలరించారు.

అలాగే డి.ఎం.మిత్ర పాడిన 'అహో ఆంధ్రభోజా' (మంచిమనసులు) 'కడవెత్తుకొచ్చింది కన్నెపిల్లా' (దసరాబుల్లోడు), బి. వినోద్ బాబుతో కలిసి పాడిన 'శివ శంకరి-శివానందలహరి' (జగదేక వీరుని కథ), పౌరాణిక చిత్రాల్లోని పద్యాలతో వీనుల విందు చేశారు. బి. వినోద్ బాబుతో పాటు కీబోర్డ్స్‌పై వెంకటేశ్, శివశంకర్ (తబలా), పి.వసంత్ (ప్యాడ్స్), నరేష్ (పెర్కషన్)లు వాయిద్యసహకారం అందించారు. గానలహరి అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎం. అంజనేయ ప్రసాద్, మహాసభ అధ్యక్షుడు జి. హరికిషన్, ప్రధానకార్యదర్శి భోగ సహదేవ్, ట్రస్టు అధ్యక్షుడు ఎల్.వి.రావు, మహిళా శాఖ అధ్యక్షురాలు వాణీరావులతో పాటు ఘంటసాల రత్నకుమార్, డి.ఎ.మిత్ర, బి.వినోద్‌బాబు, వేదికనలంకరించారు. వేడుకలకు హాజరైన ఘంటసాల




అభిమానులకు జి.హరికిషన్ ధన్యవాదాలు తెలిపారు తెలుగుదనం ఉట్టిపడే ఇలాంటి కార్యక్రమాలకు సహకారం అందిస్తే మరిన్ని నిర్వహిస్తామని సహదేవ్ ఆంధ్రాబ్యాంక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథికి, కళాకారులకు ఆంధ్రమహాసభ తరపున శాలువా జ్ఞాపిక, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. మహాసభ కల్చరల్ వైస్‌ప్రెసిడెంట్ ఎ.వి. నాగేశ్వర రావు చక్కటి వ్యాఖ్యానంతో పాటు వందన సమర్పణ చేశారు.






ఇట్టి కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఎల్.వి.రావు, వినాయక రామరావు, బి.హెచ్. రాంమూర్తి, సంకు సుధాకర్, పరిపాలన శాఖ ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి డి. గంగాధర్, కోశాదికారి వై. రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు, అనుమల్ల రమేష్, రాపెల్లి పరమేశ్వర్, బింగి సత్యనారాయణ, దాస చంద్రకాంత్, పిల్లమారుపు గంగాధర్, గుంటుక పరశురామ్, శెకెల్లి రాములు, వాసాల శ్రీహరి, బడుగు విశ్వనాథ్, తదితరులు పాల్గోన్నారు.

## తేది 27.12.2009 ఆదివారం 'లోకల్ టాలెంట్ షో'

చిన్నారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో మహాసభ ఆదివారము 27 డిసెంబర్ సాయంత్రం "లోకల్ టాలెంట్ షో" కార్యక్రమం జరిగింది. "చిన్నారులు గానం, నృత్యం ద్వార తమలోని ప్రతిభను చాటేందుకు ఈ కార్యక్రమం



ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అధ్యక్షులు డా॥ జి హరికిషన్ గారు తెలిపారు.

సుమారు 60 మంది చిన్నారులతో పెద్దలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అధ్యక్షులతో, ప్రధన కార్యదర్శి భోగ సహదేవ్, న్యాయ నిర్ణేతలుగా పాల్గొన్న శ్రీ ఓ. సుబ్రహ్మణ్యం, శ్రీమతి డి. గిరిజా, శ్రీమతి బి. కళ్యాణ గౌరి, శ్రీమతి అన్నపూర్ణ



దీప ప్రజ్వలన చేసిన పిదప 'శ్వేతంబర శోభితే' అనే ప్రార్థన గీతంతో అన్నపూర్ణగారు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులతో సహ ఎంతోమంది తొలిసారిగా అడుగుపెట్టి తమ ప్రతిభలను ప్రదర్శించడం చాలా ఆనందకరం, ప్రతి ఒక్కరిలోని కళను గుర్తించడం మరియు వారికి సరియైన స్థానాన్ని కలిగించడం మహాసభ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ తెలిపారు.

న్యాయ నిర్ణేతలు కూడ స్థానిక కళాకారుల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేసారు.

ఈ నాటి కార్యక్రమంలో చూపులేకున్నా తన కీబోర్డుతో పాటను వినిపించిన గజ్జెల రాహుల్‌ను విశిష్టమైన బహుమతితో అభినందించారు . ఈ సందర్భంగా జరిగిన పోటీలలో నాలుగు విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించారు. పాటల పోటీలలో వరుసగా బి. రామనాథ్, జి.రోజా, బి.ప్రజ్ఞ, ట్రాక్ మ్యూజిక్ సహకారంతో పాడిన పాటలలో ఎస్.భావన, ఎల్.గణేష్, కె.సుజిత్ కుమార్, నాట్యం (సోలో)లో రోజా గజ్జల, అద్వైత, సందీప్, నాట్యం (గ్రూప్)లో బాలాజీ, సాయిరాం, సంజనా గ్రూపులు వరుసగా బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో యెలిగేటి రాజ్‌కుమార్, వై. రాజేంద్ర ప్రసాద్, డి. గంగాధర్, పి. గంగాధర్, శెకెల్లి రాములు, జి. పరుశురాం, బింగి సత్యనా రయణ, సోమల్ లత, పిల్లమారపు పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# PADMASHALI MITRA MANDALI Mumbai (REGD.)

# పద్మశాలి మిత్ర మండలి, ముంబయి (రజిష్టర్)

11, Bajiwala Chawl No. 8R, Sayani Road, Mumbai - 400 025

## నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

## స్వర్ణోత్సవ వేడుకలు 2010

### Managing Committee

**Yapuram Venkateshwar**
*President*

**Tumma Satyabhanu**
**Racharla Mallesham**
*Vice President*

**Adepu Shrihari**
*General Secretary*

**Gadde Venkateshwar**
*Organizing Secretary*

**Muskur Bharati**
*Educational Secretary*

**Arutla Mallaiah**
*Treasurer*

**Chatla Rameysh**
*Assistant Treasurer*

**Yeligeti Rajkumar**
*Cultural in Charge*

**Katta Vasudeo**
*Sports in Charge*

Advt.

### Board of Trustees

*Chairman:* **Elle Anjaiah**

**Committee Members**

Vannam Satyabhushanam
Bhoga Bhumeshwar
Ambati Sanjeev
Maheshwaram Krishna
Perla Anant
Saide Anand

**Trustee Members**

Pitla Hanumanta
Pillalamarri Anjaiah
Bandi Gangadhar
Vallakanti Laxman
Racharla Shankar
Perla Vittal
Dyavarishetty Gangadhar
Pitla Balakrishna

**Advisers**

Bale Gangaram
Pitla Narayana
Bomma Balaram
Chintakindi Shanker
Perla Satyanarayana
Jilla Govardhan

**PADMASHALI GRADUATES & STUDENTS ASSOCIATION (PGSA)(Regd.)**

- Networking padmashali's around the world for Community Development -

పద్మశాలి గ్రాడ్యుయేట్స్ & స్టుడెంట్స్ అసోసియేషన్ (పి.జి.ఎస్.ఎ.)(రిజిష్టర్డ్)

www.padmashali.org

# PGSA in association with

## The Bombay Andhra Mahasabha & Gymkhana

ORGANISING AN EDUCATIONAL SEMINAR ON

# HOW TO ACHIEVE 90% & above in S.S.C, H.S.C. & MHT-CET EXAMS

## by Prominent Speakers

## on 10TH JANUARY, 2010 AT SHARP 9:00 AM

Venue

**The Bombay Andhra Mahasabha & Gymkhana**

Opp. Raja Shivaji Vidhyalaya, Hindu Colony, Dadar (E), Mumbai.

**All students appearing for SSC/ICSC, HSC & MHT-CET Exams in 2010 and their Parents are requested to take advantage of this Seminar. Enroll your names at the earliest to avoid the last minute rush.**

**For more Details & Registration**

*Trustee chairman* : Dasha Chandrakanth 9869158100

*President PGSA* : Sabban Ramdas 9370211578

*Chairman-Edu. Committee* : Ganji Govardhan 9821367921

*General Secretary* : Maheshwaram Chandrashekhar 9821494431

*President - BAMS* : **Dr. Harikishan**

*General Secretary - BAMS* : **Bhoga Sahadev**

*VP -Literary & Gymkhana - BAMS* : **Anumalla Ramesh**

# స్వగతం....

**భమిడిపాటి కళ్యాణి**



సాయంత్రం కావొస్తోంది. సవారికి వేళవుతోంది. సెలవు రోజులైతే మరీ సందడి. పిల్లలంతా పార్కుల్లోనూ, బీచ్‌లలోనూ మకాం పెట్టేస్తారు. కొంతమందిని వాళ్ళ తల్లిదండ్రులు తీసుకొస్తారు. బాగా డబ్బున్నవాళ్ళ పిల్లల్ని ఆయాలు, పనిమనుషులూ తీసుకొస్తారు. చిన్నపిల్లలు తిరగడానికి రకరకాల వాహనాలు, బ్యాటరీతో నడిచే కార్లు, మోటారుసైకిళ్ళు, రంగులరాట్నాలూ, జట్కాబండ్లతో ఒకటే కోలాహలంగా ఉంటుంది.

ఇలాంటి రద్దీమయ మహాముంబయి నగరంలో మాలాంటి మూగ జీవాల గోడు పట్టించుకునే వారెవరూ ? అందరికీ పొట్ట కూటికోసం తాపత్రయమే.

"మమ్మీ ! నేనా ఏష్‌కలర్ గుర్రం మీదనే ఎక్కుతా!" అరే! ఆ పాప నావైపే వస్తోంది, అంటే నారంగు తెల్లటి తెలుపు మల్లెపూవు లాంటి తెలుపని అమ్మ చెప్పిన మాటలన్నీ అబద్ధమా ? లేక దుమ్ము, ధూళి వలన నా రంగే మారిపోయిందా ? ఏమో! అంతటా నీటి సమస్యేకదా ! మనసం తృప్తిగా స్నానం చేసి ఎన్నిరోజులైందో! అరే బంటీరాజా! రుకోనా అంటున్న గంగూబాయ్ అలవాటైన గొంతు. ఈ బంటీ ఎవరి అబ్బాయో! గానీ ప్రతిరోజూ విధిగా గుర్రపు స్వారీకి వస్తాడు. రాత్రి ఎంతపొద్దుపోయినా సరే స్వారీ చేసి తీరవలసిందే. గత జన్మలో ఏ రాజ్యానికి యువరాజోమరి?

ఈ మాయానగర జీవనపోరాటంలో మా రంగు, రూపు, వేషాలన్నీ మారిపోయాయి. ఆ రాజసం, ఠీవి ఏమైపోయాయో! వీపుపై రంగురంగుల గుడ్డలు, కాళ్ళకి గజ్జెలు, తలమీద రిబ్బన్లు రబ్బరు బూరాలతో మమ్మల్ని అలంకరించి పిల్లలని ఆకర్షించే ప్రయత్నమన్న మాట. గుర్రాలమా! గాడిదలమా! గంగిరెద్దులమా! అన్పిస్తూ ఉంటుంది ఒకోసారి.

"గుర్రానికి గుగ్గిళ్ళు" అని మీరు వినేఉంటారు. అది మా ఆహారం కదా! అసలాగుగ్గుళ్ళంటే ఎలా ఉంటాయో! వినడమే తప్ప ఏనాడూకనలేదు. వారానికి రెండుసార్లు ఎక్కడ నుంచో ఓ పచ్చగడ్డిలాంటి నాలుగు పరకల్ని తెచ్చి రుచి చూపిస్తాడు మా యజమాని. అవి నంజుకున్నట్టు ఉంటుంది కానీ కడుపు నిండదు. దగ్గర్లోని చిన్నచిన్న హోటల్స్‌లో మిగిలిపోయిన కూరలు, పళ్ళతొక్కలూ, అన్నం.... ఇలాంటివి టోకున తెచ్చి మాకు ఆహారంగా వేస్తాడు. ఆకలి మంటకి తింటున్నదేంటో కూడా తెలియదు.

కడుపు కూటికై కష్టపడడం మానేసి, తేనె పూసినకత్తిలా రెండునాలుకల నాగులా వంచన, మోసం, దగాలలో ఆరితేరి, కల్మషాన్ని నింపుకుంటున్నాడు మనిషి స్వార్థమే పరమావధిగా నగరంలో అవినీతి, అక్రమాల నగారా మ్రోగిస్తున్న మానవుడి ఆహారం... అన్నం... అరే! అన్నం తినే మనుషుల బుద్ధి మాకూ అలవడుతోందేమో! ఏదీ.... దారి?

గడ్డి తినడం మా సహజగుణం అయితే, గడ్డికరుస్తున్న ప్రవృత్తి మానవనైజంగా మారింది.

ఇహ పరుగు మొదలెడితే ఆపకుండా ఉరుకుతూ యోజనాల దూరాన్ని అధిగమించే మా స్వాభావిక వేగానికి ఈ మెట్రో నగరంలో సిగ్నల్ సంకేతాలు.... గతినిరోధకాలు.... అసలు పరుగే మరచిపోయి వేగం... అంటే తెలీని మరబొమ్మలుగా, కీలుగుర్రాలుగా, మనిషి తయారు చేసిన యంత్రాలూగ మా జీవితం ఇలా నిశ్చలనమైపోవలసిందేనా?

నిరంతరం యంత్రాల నడుమ, మంత్రించినట్టు కదలాడుతూ, అనేక రకాల వాహనాలతో వేగాన్ని కొలుస్తూ దూరాన్ని నియంత్రించే ఈ మహానగర ప్రజలు రోబోట్‌ల వలె మారుతున్నారు. జీవచ్ఛవాలవలె సంచరిస్తున్నారు. ప్రాణం ఉన్న ఓ జీవి! జంతువు....వేగానికి ప్రతిరూపం తమతో పాటూ తమ మధ్యన చావలేక... నిత్యం చస్తూ బ్రతుకుతోందని..... ఎరుగలేకున్నారు.

ఇంత దుర్భరమైన పరిస్థితుల్లో కూడా మాకు ఆనందం కలిగించేది విదేశీయుల "విక్టోరియా" మోజు. విమానాల్లో వచ్చి అడిగినంత రుసుము కట్టి జట్కాబండి ఎక్కి విహరిస్తూ మహదానందాన్ని పొందే అల్పసంతోషులు. అలాంటి బేరం రోజుకు ఒకటి తగిలినా చాలు! మా యజమానికి పండగే మరి!

హాస్య దర్పణం

నవ్వుకుందాం

(కమెడియన్ భార్యతో)

**కమెడియన్ :** ఎలాఉంది పర్మేన్స్

**భార్య :** బహుశా నేను చెవిటి దాన్ని అయితే బాగుండేదెమో !

## జరకూరుంటేయ్యవ్వా

భిక్షగాడు ఇంటి యజమానురాలు ఇలా మాట్లాడు కుంటున్నారు

**భిక్షగాడు :** జరకూరుంటేయ్యవ్వా ! జర బువ్వుంటెయ్యవ్వా ?

**కోడలు :** వెళ్లి రావయ్యా ! వెళ్లిరా !

**అత్త :** లోపలినుండి బయటకు వచ్చి ! ఏ భిక్షగాడా ఇటురా ! నా కోడలు వెళ్లమన్నదని వెళ్లడమేనా ? ఇటు రా ! (భిక్ష యిచ్చిన తర్వాత) ఇప్పుడు వెళ్లిరా ! ఇక ముందు కూడా నేను వచ్చి చెప్పేదాక వెళ్లవద్దు.

## పిచ్చివాడు

(ఇద్దరు ప్రక్కవాళ్లు ఇలా మాట్లాడుకుంటున్నారు)

**మొ. :** చూడయ్యా ! మీ బాబు మొన్న మా బాబు పుస్తకాలన్నీ చించిస్తే వాడు కొద్దిగా వాడండీ అన్నావు. నిన్న గాజు కుండ పగుల గొడితే కూడ వాడు కొద్దిగా పిచ్చి వాడండీ అని అన్నావు. ఈ రోజు చూడు నా కొత్త టి.వి గ్లాసు పగుల గొట్టాడు అప్పుడల్లా వాడు కొద్దిగా పిచ్చివాడండీ ! అంటావు మరి పిచ్చి వాడైతే ఎప్పుడైనా మా వస్తువులనే ఎందుకు పగుల కొడతాడండీ మీ వస్తువులను ఎందుకు పగుల కొట్టడండీ

**రే. :** వాడనుకున్నంత నా వస్తువు పరాయి వస్తువు తెలుసుకోలేనంత పిచ్చివాడు కాదండీ.

## ఫోర్ వీలర్ అడిగిన భక్తుడు

(భక్తుడు గణపతి ఇలా మాట్లాడుకుంటున్నారు)

**భక్తుడు :** గణపతి దేవా ! నాకొక ఫోర్ వీలర్ ప్రసాదించు స్వామి !

**గణపతి :** అమాయకుడా ! కృతాయుగం నుండి కలియుగం దాక నేనే కనీసం సైకిలన్నా లేక ఎలుక వాహనముతోనే సరిపెట్టుకుంటున్నాను గదా ! నీకెలా ఫోర్ వీలర్ ప్రసాదించను ?

## 'ఫిర్ మిలేంగే'

(ఇద్దరు స్నేహితులు ఇలా మాట్లాడుకుంటున్నారు)

**మొ. వాడు :** ఏక్సిడెంటు అయి కాలు విరిగినా తొందరగానే నడుస్తున్నావుగా ! మరెందుకేడుస్తున్నావు ?

**రె. వాడు :** దానికి కాదురా నేను ఏడిచేది. ఏక్సిడెంటు చేసిన ట్రక్కు వెనుక 'ఫిర్ మిలేంగే' అని రాసుందిగా అందుకని.

## పెన్ షాట్..!!

సాహితీ దర్పణం — కవిత

సంవత్సరం కొత్తదే
బతుకులే పాతవి..

నీటి చుక్కకు అన్నం బుక్కకు
పోరాటం మాది.
చికెన్ టిక్కాకు చిన్నదాని పక్కకు
ఆరాటం మీది..

పబ్బులు క్లబ్బులు
జానీవాకర్ సెలయేళ్లు..
రాత్రంతా సరదాలు మీకు..

గబ్బులు గలీజులు
దోమలు రోగాలు
జీవితమంతా తగాదాలు మాకు..

కొవ్వెక్కిన కొలతలు
కవ్వించే కైపులు
తగ్గించిన బట్టలు
కావాలనే మీరు..

కోడిపిల్లల ఆకారం
కొండెక్కిన సంసారం
చిరిగిన బట్టలుపొట్టలు
కరిగే వత్తులు మేము..

స్నేహితులారా..
మీకు శుభాకాంక్షలే..
మాపైనే కదా ఆంక్షలు..

మీకు ప్రతి రోజూ ఒక
కొత్త సంవత్సరం..
మాకే..
ప్రతి నిమిషం
ధృతరాష్ట్ర పరిష్వంగం..!!

- సంగెవేని రవీంద్ర, ముంబై.


☞ మనిషి క్రోధాన్ని దయాగుణంతోను, చెడుని మంచితనంతోనూ జయించాలి

☞ మాటలను తగ్గిస్తే మనసు అదుపులోకి వస్తుంది

# TRIBUTE

***Paying Homage to the departed soul***

***With profound grief and sorrow we deeply mourn the sad demise of our members .***



Shri Yeligeti Rajaram
(Date of Death : 15-06-2009)



Shri J.R. Bhushanam Reddy
(Date of Death : 27-10-2009)



Shri Behra Balkrishna
(Date of Death : 27-11-2009)

**Dr. D.V.P. SUBBARAO**
**(Date of Death : 15-06-2009)**

**VALIDRA NAGARAJU**
**(Date of Death : 16-07-2009)**

భగవంతుడు వారి ఆత్మకు సద్గతి కలిగించు గాక... వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తున్నాము.


# Shree Ganesh Enterprises

***Real Estate Consultant***

Contact : 9322676343
Resi. : 64169134



Kishan G. Vasala




Advt.

Dealing in : Sale, Purchase, Rental & Personal Loan

Shop : PMGP Colony Bldg. No.10, Shop No.6, Mankhurd (W), Mumbai -43.

**Resi. : Plot 12/0/5, Baiganwadi, Govandi, Mumbai - 43**

# ఎగ్‌లెస్ చాక్లెట్ కేక్



## కావలసిన వస్తువులు

పంచదార - ఒక కప్పు
పెరుగు - ఒక కప్పు
రిఫైన్డ్ నూనె - ముప్పావు కప్పు
మైదా - ఒకటి ముప్పావు కప్పు
కోకోవా పౌడర్ - ఏడు చెంచాలు
వంటసోడా - చెంచా
వెనిలా ఎసెన్సు - చెంచా
పాలు - పావుకప్పు


చాక్లెట్ ఐసింగ్ కోసం...
కోకోవా పొడి - 4 చెంచాలు
ఐసింగ్ షుగర్ - వంద గ్రాములు
గోరు వెచ్చని నీరు - 4-5 చెంచాలు
వెనిలా ఎసెన్సు - నాలుగైదు చుక్కలు

## తయారు చేసే విధానం

కోకోవా పౌడర్, ఐసింగ్ షుగర్‌ను జల్లెడపట్టి గోరువెచ్చని నీరు వెనిలా ఎసెన్సు చేర్చి పేస్టులా తయారు చేయాలి, మిశ్రమం కొద్దిగా పలుచగా ఉండాలి. దీనిని నేరుగా చల్లబడిన కేకుపై వేయవచ్చు. కేకుపైన వేస్తే అది కిందకు జారిపోవాలి.

మైదా, సోడా, కోకోవా పౌడర్‌ను జల్లెడ పట్టి ఓ పక్కన పెట్టుకోవాలి, నూనే, పంచదారను కలిపి ఓవైపునే చెక్కచెంచాతో బాగా గిలకొట్టాలి. దీనికి పెరుగు చేర్చి, మరోసారి గిలకొట్టాలి. బీటర్ కూడా వాడవచ్చు. ఇప్పుడు జల్లెడపట్టిన పదార్థాలన్నింటిని వేసి... మరోసారి గిలకొట్టాలి. చివరగా ఎసెన్సు, పాలు చేర్చాలి. ఈ మిశ్రమాన్ని నేరుగా వేడిని తట్టుకునే గాజుపాత్ర లేదంటే మైక్రోవేవ్ పాత్రలో గాని వేయాలి. తొమ్మిది నిమిషాల పాటు మైక్రోవేవ్‌లో ఉంచి తీసేయాలి. చల్లారిన తర్వాత పాత్రను ప్లేటుపై బోర్లిస్తే కేకు వచ్చేస్తుంది. దీనిపై చాక్లెట్ ఐసింగ్‌తో టాపింగ్ చేయాలి. చివరగా చాక్లెట్ కర్ల్స్‌తో అలంకరించాలి.

# వెజిటబుల్ జైపురి



## కావలసిన వస్తువులు

బీన్స్ - పావుకిలో
క్యారెట్స్ - 2 మీడియం సైజ్
కాలీఫ్లవర్ - చిన్న పూవు
టమోటాలు - 3
పన్నీర్ - 100 గ్రాములు
ఉల్లిపాయలు - 2
జీడిపప్పు - 30 గ్రాములు
గసగసాలు - 20 గ్రాములు
పెరుగు - 1 కప్పు
కొత్తిమీర - 1 కట్ట
అల్లం, వెల్లుల్లి పేస్ట్ - 1 టీ స్పూన్
నూనె - 4 టీ స్పూన్స్
ఉప్పు - రుచికి సరిపడ
కారం - 1 టీ స్పూన్
పసుపు - అర టీ స్పూన్

## తయారు చేసే విధానం

క్యారెట్, బీన్స్, కాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి పది నిమిషాలు ఉడకపెట్టి నీటిని వార్చుకోవాలి. గసగసాలను, జీడిపప్పును మిక్సీ వేసుకోవాలి. తరువాత స్టవ్ మీద బాణలి పెట్టి తరిగిన ఉల్లిపాయ ముక్కలను వేయించుకోవాలి. దీనిలో ఉడికించిన కాయగూరల ముక్కలను వేసి దోరగ వేయించుకోవాలి. తర్వాత పెరుగు, టమాటాలు ఉప్పు, కారం, పసుపు వేసి చిక్కబడేవరకూ ఉడికించు కోవాలి. పన్నీర్‌ను తురిమి ఈ కూరలో కలిపి కలబెట్టుకోవాలి. చివరలో కొత్తిమీర చల్లుకున్న వెజిటబుల్ జైపురి అన్నంలో కానీ చపాతీలో కాని తింటే రుచిగా ఉంటుంది.

# సయాజీరావు శీలం స్మృతివ్యాసం

మచ్చ ప్రభాకర్

గత సంచికలో ప్రసిద్ధ తెలుగు సాహితీవేత్త, సంఘ సంస్కర్త ఎస్.ఎమ్.వై. శాస్త్రి గారి గురించి పరిచయం చేసిన వ్యాసం మీరు చదివే ఉంటారు. ఇప్పుడు మహారాష్ట్ర ప్రముఖ తెలుగు రాజకీయ నాయకుడు, సాహితీవేత్త ముంబయి నివాసులైన సయాజీరావు శీలం గురించి నేర్చుకుందాం.

ప్రసిద్ధ వర్లీ–బాంద్రా సీలింక్ ఓవర్ బ్రిడ్జ్ గురించి మన కందరికీ తెలిసిన విషయమే. దానికి ఏ గొప్పవ్యక్తి పేరుతో స్మృతి చేసుకోవాలన్న అంశంపై వాదోపవాదాలు జరుగుచున్నవి. గతంలో ఇలాంటి ఎన్నో అంశాలపై వివిధ రాజకీయ పక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదాల చర్చలు కొనసాగిన విషయం మీరు గమనించే ఉండవచ్చు. ఉదాహరణకు బాంద్రా ఓవర్ బ్రిడ్జ్ పై మొరార్జీ దేశాయి – ఠాక్రేల మధ్య జరిగిన వివాదం. కాని మన తెలుగు వారిలోనే ముంబయి నగరంలోని ఒక పెద్ద ఓవర్ బ్రిడ్జికి (ఉడ్డాన్‌పూల్) ఒక ప్రముఖ తెలుగు రాజకీయ నాయకుని పేరు పెట్టారన్న విషయం ఎంతమందికి తెలుసు? ఇంతకూ ఆ బ్రిడ్జ్ ఏదో ఇప్పటికైనా ఊహించగలిగారా? అదే బాయ్‌ఖలా ఫైర్ బ్రిగేడ్ నుంచి జే.జే. ఆసుపత్రి దిక్కుకు వెళ్ళే బ్రిడ్జ్. మహారాష్ట్ర ప్రభుత్వం దానికి సయాజీ శీలం బ్రిడ్జ్‌గా పేరును నిర్ధారించి అమలు జరిపింది. మహారాష్ట్ర అసెంబ్లీ తొలి స్పీకర్‌గా శీలం పని చేశారు. గొప్ప సంఘసంస్కర్తగా, ప్రముఖ జాతీయ రాజకీయ నాయకునిగా ఎదిగిన తెలుగు వ్యక్తి. ఆ మహానుభావుడు చేసిన సామాజిక కార్యాలను, దేశభక్తిని (స్వాతంత్ర్య పోరాట యోధుడు) గుర్తించి ఆయన స్మృతి నిమిత్తం ముంబయి తెలుగు ప్రజల ఏ విజ్ఞప్తి లేకుండానే ఏకగ్రీవంగా తీర్మానించి ఆ పేరును సూచించడం తెలుగు వారందరు గర్వించదగ్గ అంశం. అలాంటి గొప్ప రాజకీయ నాయకుని గురించి, ఆయన జీవిత చరిత్ర గురించి క్లుప్తంగానైనా సరే తెలుగు వారందరు తెలుసుకోవాలన్న ధ్యేయంతో ఈ చిన్న వ్యాసం వ్రాయడం జర్గుచున్నది.

## "సయాజీరావు శీలం – రాష్ట్ర అసెంబ్లి తొలి స్పీకర్"

సయాజీరావు శీలం 18 మే, 1896 రోజున కామాటీపురలో జన్మించారు. వృత్తి రీత్యా బట్టల వ్యాపారం చేసే కుటుంబం నుంచి ఎదిగి వచ్చినవాడు. విల్సన్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు మాధ్యమంలో ఆ కాలంలో చదువుకోగలిగిన వ్యక్తి. అందులో మూడవ తరగతి చదువుచున్న వేళనే, డా॥ బసరత్ లాంటి స్నేహితులతో కలిసి 1908 లోనే "తెలుగు బాలక్ జ్ఞానోత్తైజ్జన" సంస్థను స్థాపించాడు.దాని తరఫున వ్యాసరచన, వక్తృత్వ పోటీలను, మేధావుల వ్యాఖ్యానాలను, క్రీడా స్పర్థలను నిర్వహించి తెలుగు సమాజాన్ని చైతన్య పరిచే కృషికి పూనుకున్నాడు. కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు కన్నాముందే (ఆంధ్రపత్రిక) తెలుగు సమాచార మాస పత్రిక నడిచేది. దానికి ప్రముఖ సంఘసంస్కర్త మేధావి శంకర్ రావు పర్‌శా సంపాదకుడిగా ఉండేవాడు. అతనివలె తానుకూడా ఎదగాలని మాసపత్రిక సహితం నడపాలన్న పట్టుదలతో 1917 లోనే "తెలుగు మిత్ర" మాస పత్రికను మొదలెట్టిన గొప్ప సాహితీవేత్త. ఈ పత్రిక ఎక్కువ కాలం నడవక పాయినా, దాని భావోద్వేగ భాషాశైలి చూసి ఎందరో ప్రముఖులు దానిని ప్రశంసించారు.

1918 లో దేశ వ్యాప్తంగా అంటురోగాలు ప్రబలి ముంబయిలో వేలాది ప్రజలు దాని బారిన పడ్డారు. అప్పుడు శీలం, ఆయన సహచరులు రాత్రింబగలు వారికి సేవలు అందిస్తూ గొప్ప శ్రద్ధ తీసుకున్నారు. డా॥ అంబేద్కర్, అస్పృశ్యులకు మందిర ప్రవేశ ఉద్యమం మొదలు పెట్టక ముందే అక్టోబర్ 2, 1932 రోజున పండిత్ మదన్ మోహన్ మాలవీయ హస్తాలతో కామాటిపూర్‌లోని 7 మందిరాలలో వారికి ప్రవేశ అర్హతనిస్తూ సమిష్టిగా పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. దాని గొప్పతనం శీలంకే దక్కుతుంది. ఇప్పటికీ దేశంలో అంటు రానితనం ఉంది. కొన్ని దేవాలయాల్లో అస్పృశ్యులకు ప్రవేశం కల్పించకపోవడం ఉంది. ఇవన్నీ భారత జాతి సిగ్గుగా తలదించుకోవాల్సిన అంశాలే. ఈ నాటికీ మారని సామాజిక పరిస్థితులను ఆనాడే శీలం వారి బృందాలు ఎదుర్కొని సంఘసంస్కరణ కార్యాలు చేయడం చారిత్రాత్మకమైనవి. మద్యపాన నిషేధానికి ఒక సమితిని స్థాపించి దానికి అధ్యక్షునిగా కొనసాగి ఎంతో పకడ్బందీగ దానిని అమలు పరచగలిగిన ధీరుడు. తిలక్ చనిపోయినపుడు అతని విగ్రహాన్ని ప్రతిష్ఠింప చేశాడు. ఆ కాలంలో ఆ విగ్రహ హోదాను పెంచిన తీరు చూసి ప్రముఖ జాతీయ నాయకులందరు ఎంతో

మంత్రముగ్ధులయినారని ప్రముఖ చరిత్రకారులు కొనియాడారు. భూమయ్య యశోనెల్ కంటి ఆసుపత్రి కోసం బ్రిటిష్ వారి వద్ద నుంచి అదనపు నిధులు రప్పించి ప్రజలకు ఉచిత వైద్య సేవలందించిన మహానాయకుడు.


1922 లో మహాపాలికకు తొలిసారి ఎన్నికై తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించాడు. అప్పటినుంచి 1960 వరకు ఆయన వెనుకకు తిరిగిచూడలేదు స్థానిక సమితి, కామ్‌కాజ్ సమితి, ఉద్యాన వనాల సమితులకు అధ్యక్షులుగా నియమించబడ్డాడు. బాంబే ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ కమిటి, స్కూల్ కమిటీలకు సభ్యునిగానూ, సలహాదారుగాను పని చేశాడు. ముంబయి మున్సిపల్ పాఠశాలలకు స్వంత భవనాలకు రూపకల్పన చేసిన తొలి వ్యక్తి శీలం అన్న విషయం బహూశ తెలుగు మున్సిపల్ పాఠశాల ఉద్యోగస్తులకు కూడా తెలియక పోవచ్చు కానీ చరిత్ర అతని కృషిని మరిచి పోకుండా సహకరించింది. అతనిని తొలి అసెంబ్లీకి మొదటి స్పీకర్‌గా గౌరవమిచ్చి ఆదరించింది. తర్వాత పాండిచ్చేరికి గవర్నర్‌గా నియమించి సత్కరించింది.

1960 లో మహారాష్ట్ర రాష్ట్రం ఏర్పడిన పిదప రాజకీయ కార్యాభారాలన్ని మరాఠీలో కొనసాగాలని దృష్టి సారించి అందుకు అనుగుణమైన"రాజ్యంగ శబ్దకోష పరిభాషను" తయారు చేశాడు. ఈ క్రమంలో ఆయన రెండు ప్రసిద్ధ గ్రంథాలు వ్రాశారు. అవి "పరిపాలనా వాక్ ప్రయోగం" మరియు "పదశబ్ద కోశం" గొప్ప రాజకీయ నాయకుడిగానే కాకుండా గొప్ప సామాజిక న్యాయ ఉద్యమకర్తగా, సాహితీవేత్తగా, మానవతావాదిగా మహారాష్ట్ర రాజకీయాల్లో, సాహిత్యరంగంలో తనదంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సయాజీరావు శీలం, చిరస్థాయిగా తెలుగు వారి గుండెల్లో పది కాలాల పాటు నిలవ గలిగే మహోన్నత వ్యక్తి అనుటలో ఏ మాత్రం సందేహం లేదని భావిస్తున్నాను.

...మచ్చ ప్రభాకర్ ■■■



## అభినందనలు



మహాసభ సభ్యులు, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు శ్రీ మచ్చ ప్రభాకర్ గారికి **'బాబాసాహెబ్ డా. అంబేద్కర్ సాహిత్య అకాడెమీ నేషనల్‌ఫెలోషిప్-2009'** అవార్డు ప్రదానం చేశారు. ప్రభాకర్ గారు 'నడుస్తున్న చరిత్ర', 'అంబేద్కర్-కర్ణుడు', 'శంభూకుడు' అనే గ్రంథాలను రచించారు. దళిత సాహిత్యంలో విశేష కృషి చేసినందుకు గుర్తింపుగా ఆయనకు ఈ అవార్డు భారతీయ దళిత సాహిత్య అకాడమీ తరపున డిల్లీలో ప్రదానం చేశారు.

అలాగే మహారాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యాన నిర్వహించే 'విజ్ఞాన ప్రదర్శన పోటీలో వార్డ్, జిల్లా స్థాయిలో మొదటి, రెండవ బహుమతి పొందిన సందర్భంగా ఆంధ్ర మహాసభ తరపున అభినందనలు.

## వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలకు విషయములు

**Topics for Essay writing and Elocution competition**

1) విద్య.. నేటి సమాజంలో దాని ప్రాముఖ్యత 2) జాతీయ సమైఖ్యత, 3) గ్రంధపఠనము... ఆవశ్యకత, 4) దేశభక్తి,

1) Important of Education, 2) Humanity and Sensitivity, 3) Roll of Sport & Physical Education, 4) Environment awareness

Note : 1) Students should select any one topic from the above for essay or elocution..
2) Competition will be held in the auditorium of Mahasabha.
3) Winners will be felicitated on 26th January, 2010 at 10 am in the Mahasabha.

# అమరజీవి పొట్టి శ్రీరాములు



ఒక వ్యక్తిలో నిగూఢంగా దాగి ఉండే మహానీయత బయటికి ఆవిష్కృతం అయితే గాని ఆ వ్యక్తి గొప్పదనాన్ని సరిగ్గా మనం అంచనా వేయడం జరుగదు. ఒక మహానీయుని ప్రభావం మనమీద పనిచేస్తోందని మనకు తెలియకుండానే అలాంటివారి మనుగడ మనకు మేలు చేస్తూ ఉంటుంది. ఏ వస్తువైనా అది మూర్తిగా మనకు దక్కకుండా చేజారిపోయినప్పుడు గాని దాని విలువలో సగం కూడా మనం గుర్తించము. సరిగ్గా అదే జరిగింది పొట్టి శ్రీరాములు విషయంలో.

ఒక ఉదాత్త లక్ష్యం కోసం, ప్రియతమమైన ఒక ఉద్యమంకోసం పొట్టి శ్రీరాములు చేజేతులా తన ప్రాణాలను దారపోసినప్పుడు ఒక్కసారిగా దేశం నలుమూలల నుంచీ వినవచ్చిన ప్రశంసలూ, వ్యక్తమయిన భక్తిప్రపత్తులూ, భారతదేశ చరిత్రలో బహుశ ఒక్క మహాత్మాగాంధీ నిర్యాణాన్ని మినహాయిస్తే మరి ఏ ఇతర నాయకుని అస్తమయ సందర్భం లోనూ కనివిని ఎరుగము. గాంధీజీ నమ్మినబంటు శ్రీరాములు, మహాత్ముడు బోధించిన సత్యం, అహింస, నిర్మాణ కార్యక్రమాలలో అచంచలమైన విశ్వాసం ఆయనది ! ఆత్మశక్తిలో ఆయన నమ్మకం గణనీయమైనది.

మద్రాసులోని జార్జిటౌన్‌లో అన్నాపిళ్లై వీధిలో నెం. 165 గృహంలో 1901వ సంవత్సరం మార్చి నెల 16వ తేదీన ఒక ఆర్యవైశ్య కుటుంబంలో పొట్టి శ్రీరాములు జన్మించారు. 20వ ఏడు వచ్చేదాకా చదువంతా మద్రాసులోనే సాగింది. ఆ తరువాత బొంబాయి వెళ్ళి శానిటరీ ఇంజనీర్ పరీక్ష పాసై జి.ఐ.పి. రైల్వే సర్వీసులో చేరారు. సమారు 4 ఏళ్ళు మాత్రమే ఆ ఉద్యోగంలో ఆయన ఉన్నారు. ప్రజాసేవ చెయ్యాలని అంతర్గతంగా ఉన్న తహతహ వల్ల ఆ ఉద్యోగాన్ని ఆయన అంటిపెట్టుకొని ఉండలేకపోయారు. 1927లో సత్యాగ్రహోద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజులలో తన ఉద్యోగానికి ఆయన రాజీనామా చేశారు. అంతకుముందే ఆయనకు భార్యా వియోగం సంభవించింది. గాంధీజీ మీద భక్తి ప్రపత్తుల వల్ల సబర్మతీ ఆశ్రమానికి వెళ్ళి 1938 దాకా గాంధీజీ సన్నిహిత సహచరులలో ఒకరుగా ఆయన ఉన్నారు. అహింసా వ్రతదీక్ష స్వీకరించింది లగాయితు జీవితాంతం వరకూ మనోవాక్కాయ కర్మణా గాంధీజీ ఆదేశాలను 'తుచ' తప్పకుండా శ్రీరాములు ఆచరించారు. ఒకప్పుడు గాంధీజీ అన్నారట "శ్రీరాములు లాంటి దీక్షాపరులు మరో 10 మంది ఉంటే ఏడాది తిరగకుండా నేను స్వరాజ్యం సాధించగలను" అని.

స్వాతంత్ర్య సంగ్రామంలో మూడుసార్లు పొట్టి శ్రీరాములు జైలుకు వెళ్ళారు. జైలులో కూడా నిర్మాణ కార్యక్రమం ఆయన కొనసాగిస్తూనే వచ్చారు. 1938లో సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఆ తరువాత 1 1/2 ఏళ్ళు రాజ్‌కోట్‌లోనూ, మరో 2 1/2 ఏళ్ళు గ్రామ పునరుజ్జీవన కార్యక్రమంలోను పనిచేశారు. కొమరవోలు గాంధీ ఆశ్రమంలో 4 ఏళ్ళు ఉన్నారు. 1942లో మళ్ళీ జైలుకు వెళ్ళారు. 1943, 44 లలో నెల్లూరు జిల్లాలో చరఖావ్యాప్తికి కృషి చేశారు. ఇంటింటికీ వెళ్ళి అన్ని వర్గాలవారి ఆతిథ్యాన్ని స్వీకరిస్తూ నిర్మాణకార్యక్రమ లక్ష్యాలను శ్రీరాములు ప్రచారం చేసేవారు.

ఉపవాస వ్రతం పొట్టి శ్రీరాములుకు క్రొత్తగాదు. హరిజనులకు దేవాలయ ప్రవేశం నిరాకరించినందుకు నిరసనగా నెల్లూరులోని ఒక దేవాలయం వద్ద మహాత్మాజీ ఆశీస్సులతో 23 రోజులుపాటు ఆయన నిరాహార వ్రతం సాగించి, హరిజనులకు ఆ దేవాలయ ప్రవేశ సౌకర్యం సాధించారు.

స్వరాజ్యం వచ్చినా హరిజనుల స్థితిగతులలో ఎలాంటి మెరుగూ కనిపించకపోవడం చూసి, 1948లో 29 రోజులు పాటు నిరాహారదీక్ష సాగించి, ఆ సమస్యవైపు ప్రభుత్వ దృష్టిని శ్రీపొట్టి శ్రీరాములు మళ్ళించారు. ఫలితంగా వారంలో కనీసం ఒక్కరోజయినా హరిజనోద్ధరణ కోసం కృషి చేయవలసిందిగా కలెక్టర్లుకు ప్రభుత్వం తాఖీదులు పంపింది.

సహజంగా రాజకీయాలకు ఆమడ దూరంలో ఉండే స్వభావం పొట్టి శ్రీరాములుది. అయితే నిర్మాణ కార్యక్రమమూ, రాజకీయాలు పరస్పర సంబంధం లేని ప్రత్యేకమైన అరలు కావని ఆయన గుర్తించారు. 1948లో కాంగ్రెసు తరఫున నిర్మాణ కార్యక్రమ ప్రవర్తకుడుగానూ, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్‌లో గాంధీ స్మారకనిధి సంచాలకుడు గానూ ఆయన పని చేశారు.

→

నిర్మాణ కార్యక్రమ నిర్వాహణలో అనేకమైన అడ్డంకులు ఆయనకు ఎదురయ్యాయి. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం లేని లోటు తరచూ ఆయనకు కనిపిస్తూనే వచ్చింది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే తప్ప నిర్మాణ కార్యక్రమంలో ఎలాంటి ప్రగతినీ సాధించడం అసంభవమనే నిర్ణయానికి ఆయన వచ్చారు. దేశంలో ఇతర రాష్ట్రాలలో కూడా ప్రభుత్వం విధానాల పట్ల నిర్మాణ కార్యక్రమ కార్యకర్తలతో కొంత అసంతృప్తి కనిపిస్తూ ఉండడం ఆయన గుర్తించకపోలేదు. అయినా, ప్రభుత్వంలో పరిచితులూ, తమ కార్యక్రమంపల్ల సానుభూతి కలవారూ కొందరైనా ఉండడంవల్ల ఇతర రాష్ట్రాలలోని నిర్మాణ కార్యకర్తలు కొంత ప్రగతిని సాధించగలుగుతున్నారు. కానీ, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంవంటి బహు భాషా రాష్ట్రంలో – ముఖ్యంగా ఆంధ్రా ప్రాంతంలో నిర్మాణ కార్యకర్తల గోడు వినిపించుకునే నాథుడు కరువయ్యాడు. అందుచేత నిర్మాణకార్యక్రమం కోసం నిర్మాణాత్మకమైన పద్ధతిలో కేవలం ఆత్మప్రేరణవల్లనే పొట్టి శ్రీరాములు రాజకీయాలలో అడుగుపెట్టారు.

భాషారాష్ట్రాల ఆవశ్యకతను గురించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వెలిబుచ్చిన ఈ క్రింది అభిప్రాయాలను ఈ సందర్భంలో స్మరించడం సముచితం.

"జాతి, భాష, ఆచార వ్యవహారాలు సమానంగా ఉన్న ఒక పెద్ద ప్రజాసముదాయం ఒకే సువిశాల ప్రాంతంలో జీవిస్తూ ఉండడం, పారిశ్రామికంగానూ, ఆర్థికంగానూ అభివృద్ధి చెందే అవకాశాలు వారికి ఎక్కువగా కనిపిస్తూ ఉండడం జరిగితే – నా అభిప్రాయంలో – ఆ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచడానికి అంతకంటే బలమైన కారణం మరేదీ లేదు. ప్రజాస్వామిక సంస్థలు ఎక్కువగా అభివృద్ధి చెందుతూ ప్రభుత్వ కార్యకలాపాలలో ఎక్కువగా ప్రజలు పాల్గొంటున్న ఈ రోజులలో ఏ ప్రాంతపు భాషలో ఆ ప్రాంతపు ప్రభుత్వ వ్యవహారాలు జరపడం మరింత ప్రయోజనకరం కాగలదు"

1913 నుండి ఆంధ్రరాష్ట్రోద్యమం తీవ్రంగా విజృంభించడంతో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర స్థాపన సమస్యకు ప్రాధాన్యం వచ్చింది. భాషాప్రాతిపదిక మీద ఇండియాలోని రాష్ట్రాలను పునర్ వ్యవస్థీకరించడం భారతజాతీయ లక్ష్యం అయింది. మహాత్మాగాంధీ నాయకత్వం క్రింద ఇండియా అంతటా రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలను భాషా ప్రాతిపదిక మీదనే ఏర్పాటు చేయడంతో ఆ లక్ష్యానికి ఒక విస్పష్ట రూపం వచ్చింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేసే విషయంలోనూ, ఇండియా లో భాషా ప్రయుక్త రాష్ట్రాలను నెలకొల్పే విషయంలోనూ దేశంలో ఇంచుమించు ఏకాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ స్వలా భాపేక్ష కలిగిన కొన్ని శక్తులు, ఆ లక్ష్యసాధనకు అడ్డం తగులు తూ వచ్చాయి. ఆ రెండు లక్ష్యాలనూ సాధించే కర్తవ్యం పొట్టి శ్రీరాములు పాలబడింది. తాను జన్మించిందీ, జీవిస్తున్నదీ తన దేశప్రజల శ్రేయస్సంపాదను కోసమే అని నిరంతరం భావిస్తూ వచ్చిన పొట్టి శ్రీరాములకు తన ప్రాణాలు తృణప్రాయమైనవి. అచ్చమైన సత్యాగ్రహిగా అనేక సంవత్సరాలు ఆయన ఆంధ్రదేశ ప్రజలకు ఎనలేని సేవ చేశారు. చివరకు గత్యంతరంలేక ఆంధ్రదేశ నాయకులలో ఐకమత్యం సాధించే లక్ష్యంతోనూ, ఆంధ్రుల చిరకాల వాంఛితమైన ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని సాధించే లక్ష్యంతోనూ 1952 అక్టోబర్ 19వ తేదీన ఆయన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. అహింసా సిద్ధాంతం లో విశ్వాసం గలవారు ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన ప్రధాన విషయాలను అలక్ష్యం చేసినట్లయితే హింసాత్మక శక్తులు దారుణమైన పరిస్థితులను సృష్టించటం ఖాయం అని ఆయనకు తెలుసు. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కావాలనీ, పొరుగువారి స్నేహ సహకారాలతో మద్రాసు నగరపు భవిష్యత్ హోదా నిర్ణయం కావాలనీ మాత్రమే పొట్టి శ్రీరాములు కోరారు. తన లక్ష్యసాధనకు పొరుగువారి మనస్సులను నొప్పించే సంకల్పం ఎంతమాత్రం ఆయనకు లేదు.

1952 డిసెంబరు నెల 15వ తేదీ మన జాతి చరిత్రలో ముఖ్యంగా దక్షిణభారతదేశ చరిత్రలో – ఒక మరపురాని రోజు. ఆంధ్రులందరికీ చిరస్మరణీయమైన రోజు అది. ఆ రోజున ఆంధ్రప్రదేశం యావత్తూ ప్రగాఢ దు ఖసాగరంలో మునిగిపోయింది. భౌతిక దేహం వీడి పొట్టి శ్రీరాములు పవిత్రాత్మ మహాభి నిష్క్రమణం చేసిన రోజు అది. తన ఆత్మార్పణతో ఆంధ్ర రాష్ట్రస్థాపనేగాక, నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాపననూ, ఇండియా లోని ఇతర భాషా రాష్ట్రాల స్థాపననూ కూడా సాధించిన పొట్టి శ్రీరాములు అమరజీవి. ఆయన స్మృతి భావితరాలవారి మనస్సులలో కలకాలం మెదులుతూనే ఉండగలదు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన మైలాపూర్ రాయపేట హైరోడ్డులోని నెం. 126 ఇంటిని ఆంధ్రకేసరి టి. ప్రకాశం పంతులు, సామి వెంకటాచలం చెట్టి, బులుసు సాంబమూర్తి, తెన్నేటి విశ్వనాథం ప్రభృతులతో ఏర్పాటైనా పొట్టి శ్రీరాములు మిషన్‌వారి ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రయం పొంది 'అమరజీవి పొట్టి శ్రీరాములు జన్మ దినోత్సవం నాడు ఆ నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేత నడుమువరకు ఉన్న పొట్టి శ్రీరాములు శిలావిగ్రహం ఒకటి ఆ మందిరంలో ఆవిష్కరించబడింది. ప్రస్తుతం ఆ స్మారకమందిరం మద్రాసులో ఒక ప్రముఖ సాంస్కృతిక కేంద్రంగానూ, తెలుగు గ్రంథాలతో విరాజిల్లుతూ ఒక విశిష్టమైన గ్రంథాలయ నిలయంగాని భారత జాతి రత్నాలలో ఒకరైన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములకు జోహారులర్పించేందుకు దేశభక్తులెందరో నిత్యం సందర్శిస్తూ ఉండే యాత్రాస్థలంగా రూపొందింది.

పంతులు, సామీ వెంకటాచలం చెట్టి, బులుసు సాంబమూర్తి, తెన్నేటి విశ్వనాధం ప్రభృతులతో ఏర్పాటైనా పొట్టి శ్రీరాములు మిషన్‌వారి ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రయం పొంది 'అమరజీవి పొట్టి శ్రీరాములు జన్మ దినోత్సవం నాడు ఆ నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేత నడుమువరకు ఉన్న పొట్టి శ్రీరాములు శిలావిగ్రహం ఒకటి ఆ మందిరంలో ఆవిష్కరించబడింది. ప్రస్తుతం ఆ స్మారకమందిరం మద్రాసులో ఒక ప్రముఖ సాంస్కృతిక కేంద్రంగానూ, తెలుగు గ్రంథాలతో విరాజిల్లుతూ ఒక విశిష్టమైన గ్రంథాలయ నిలయంగా భారత జాతి రత్నాలలో ఒకరైన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములకు జోహారులర్పించేందుకు దేశభక్తులెందరో నిత్యం సందర్శిస్తూ ఉండే యాత్రాస్థలంగా రూపొందింది.

■ ■ ■

## సాహితీ దర్పణం

కవిత

### "మంచి మాట"

తెగింపు
ఎప్పుడైనా తీసుకోవచ్చు
ఆవేశంతోనైనా
ఆవేదనతోనైనా
కోపంతోనైనా
కొదవలితోనైనా
తేలిగ్గానైనా
తెలివిగానైనా
మెల్లంగానైనా
మెలకువగానైనా
కాని
దానికి ముడిపడి
బంధం, బాధ్యత, బరువు, పరువు
ఎన్నో ఉంటాయి
తెగే బంధం
తెగ బంధం
దోస్తీ, నేస్తాలు
మస్తీ మతలబులు
మనసూ, మనసులు
మమతా, క్షమతలు
ప్రేమతలుంటాయి
గత స్మృతులుంటాయి
స్థితి గతులుంటాయి
ఎవ్వరికీ తెలియని
ఎన్నడూ తెగని
మనస్సుకూ, మాటకు
చోటులేని
మౌన బంధాలు వుంటాయి
ఏడు జన్మల బంధాలు
ఎన్నో జన్మల
రుణ బంధాలు వుంటాయి
ఉన్న నాడూ, లేని నాడు
చిన్ననాటి చెలిమి
బంధాలు అనుబంధాలు వుంటాయి
అందుకే
తెగింపు కాకూడదు
ముగింపు
బంధాలకు
మానవ సంబంధాలకు 'అంతం'
అలుగుతూ,
అగుతూ
అరుస్తూ, పోరుతూ
అతుక్కోవడమే
అసలైన బతుకు బాట
అదే నేనెరిగిన మంచి మాట

"ఆనంద్ భారతి"
[illegible]

## డియర్ మెంబర్స్

**దర్పణం పట్ల మీ అభిమానాన్ని, కవితలు, కథల పట్ల మీ అభిప్రాయాలను మాకు తరచుగా ఉత్తరాలు, లేదా ఎస్ఎమ్ఎస్ ద్వారా తెలియజేస్తూ మీ ఉత్తమాభిరుచిని వ్యక్తం చేస్తున్న విధానం మా కెంతో ఆనందం కలిగిస్తోంది. మీ అభిప్రాయాలకు ప్రతిబింబంలా దర్పణం తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాము. దర్పణం గురించి మీ అభిప్రాయాలు రాయండి.**

ప్రధాన సంపాదకులు

## సభ్యులకు మనవి

- మీ చిరునామా గానీ, ఫోన్ నెంబర్ గానీ మారితే రాసి పంపండి.
- కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న కథలు ఇట్లాంటివి రాసి పంపండి.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యాలాంటిరంగాల్లో ఏదేని అవార్డు రివార్డు పొందినట్లయితే మాకు తెలపండి.. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమని హామీ పత్రం జతచేయండి. ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. ఉత్తర ప్రత్యుత్తరాలకు, వాద వివాదాలకు తావు లేదు.
- పెండ్లి రోజులు, పుట్టిన రోజుల వివరాలు తెలుపండి.

**TELUGU YOUTH ASSOCIATION**
(A Social Organisation)
తెలుగు యూత్ అసోషియేషన్
(సామాజిక సంఘం)
Estd. 1985
9/41, Madhusudhan Chawl, Khedgali, Sayani Road, Prabhadevi, Mumbai - 25. Mobile : 9870575912, 9821065331.

Silver Jubilee Year 25 1985 - 2010

**25** years రజతోత్సవాలు

**Silver Jubilee Celebrations**
Prize distribution & felicitation to eminent telugu people

ORCHESTRA
*Manisha Cultural Organisation, Hyderabad's*
స్వరాంజలి
**Swaranjali**
*by eminent play back singer Gayatri & Madhubapu*



*15 Lucky draw winners will get free TTD tour for 5 days and 4 nights with food & accomodation*

*For Donar Passes, Please Contact TYA*

**Date & Time : 16th January, 2010 at 7.30 p.m.**
**Venue : Ravindra Natya Mandir, Prabhadevi, Mumbai - 25.**
With Best Complements From

**S. V. CLASSES**
(The Scholar's Classes)
Celebrating successful 25 years of teaching in the field of education
Shop No. 2, Opp. B.D.D. Chawl No. 110, Worli, Mumbai-18. Phone : 24962847
Mobiles : 9987578062, 9322850596, 9869679306


# స్థానిక నాటకరంగ కళాకారులకు సువర్ణావకాశం.



ఆంధ్రమహాసభ అధ్వర్యంలో త్వరలోనే పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించాలని యోచిస్తున్నాం.

ముంబై, పరిసర నగరాల్లో పౌరాణిక నాటక తెలుగు కళాకారులు ఎందరో ఉన్నారు. సరైన వేదిక లభించక వారు తమలోని కళాతృష్ణను అణిచివేసుకోవాల్సి వస్తోంది. అలాంటి వారందరి కోసం ఒక పౌరాణిక నాటకం వేసి వారిని ప్రోత్సహించాలని మేము సంకల్పించాం. నాటకాల్లో వేషాలు వేయాలనుకునేవారు, నటన అంటే అభిరుచి ఉన్నవారు మీ మీ వివరాలతో వీలైనంత తొందరలో ఆంధ్రమహాసభ నిర్వాహకులను సంప్రదించాలనీ విజ్ఞప్తి చేస్తున్నాం.

యువకులు, యువతులు, బాలనటులు, పెద్దలు కూడా తమ వివరాలను అందించవచ్చు. నటనానుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉన్నప్పటికీ కొత్తవారికి కూడా అవకాశం ఇచ్చేందుకు పూర్తిగా ప్రయత్నిస్తాం. వేయబోయే పౌరాణిక నాటకంలో పాత్రలకనుగుణంగా నటీనటులను ఎన్నుకోవడం జరుగుతుంది.

మరైతే మీదే ఆలస్యం..! రండి..! మీలోని నటనాసక్తిని పెంచుకునేందుకు మీ పూర్తి వివరాలు, గతంలో నటించినప్పటి ఫోటోలు (ఒకవేళ ఉంటే..) లేటెస్ట్ ఫోటోలు రెండు ఒకటి ఫుల్‌సైజ్, మరొకటి పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ఆంధ్రమహాసభ నిర్వాహకులను సంప్రదించండి..! అవకాశాన్ని అందుకోండి..!!

తెలుగు భాషా,కళా, సంస్కృతుల వికాసానికి మహాసభ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మనవి చేస్తూ, ఈ అవకాశాన్ని కళాకారులందరూ వినియోగించుకోవాలని కోరుతున్నాం.

**డా॥ జి. హరికిషన్**
అధ్యక్షులు, ఆంధ్రమహాసభ.

# శరణు శరణు... అయ్యప్ప శరణు...



ఎటు చూసినా శరణుఘోష, ఊరూ వాడా అయ్యప్ప భక్తులే దర్శనమిస్తున్నారు. పవిత్ర దీక్షతో స్వామి అయ్యప్పకు ఆత్మనివేదన చేసుకుంటున్నారు. కార్తీకమాసం వచ్చిందంటే చాలు. శరణమయ్యప్ప మము కావుమయ్యప్ప అంటూ భక్తకోటి శబరిమలైవైపు అడుగులు వేస్తుంటారు. శరీరాన్నీ, మనసును చెడు నుంచి మంచి మార్గంలోకి మళ్ళించే దీక్షే స్వామి శరణమయ్యప్ప మండల దీక్ష, అందుకు అనువైనదే కార్తీకమాసం. పరిమితకాలంలోనే అయ్యప్ప దర్శనం జరుగుతుంటుంది. దీనికి కార్తీకమే ఆద్యం. మోక్షమార్గాన్ని అన్వేషించేవారూ, సన్మార్గాన జీవనయాత్ర సాగించాలనుకునే వారూ తప్పనిసరిగా జీవితకాలంలో ఒక్కసారైనా శబరిమలై యాత్ర చేయాలని ఉవ్విళ్లూరుతుంటారు.

కేరళలోని పంపానదికి చేరువన ఈ పవిత్ర కొండ (మలై) ఉంది. పశ్చిమకనుమల్లోని దట్టమైన అడవిప్రాంతంలో ఉన్న శబరిమలై భక్తుల ఆధ్యాత్మిక దాహం తీర్చే పుష్కరిణి. పంపానది నుంచి ఆలయానికి చేరేలోపు భక్తులకు అనేక పరీక్షలు తప్పవు. ఎత్తైన కొండ ప్రాంతం, అపైన దట్టమైన అడవి... ఎంతటివారికైనా సరే, అయ్యప్ప దర్శనం సులువుగా లభ్యంకాదు. కొలిమిలో కాలితేనేకానీ లోహం మాట విననట్టే, ఈ దేహం కూడా భగవంతుడు పెట్టే పరీక్షలో కాలాల్సిందే. దానికి దగ్గరదారి లేదు. ఈ సత్యాన్ని చాటిచెప్పేది శబరిమలై యాత్ర. చలికాలం... మాట వినని స్థితిలో ఉన్న శరీరాన్ని లొంగదీసుకోవాలంటే, ఈ దేహ చింతనను విడనాడి అలౌకికానందపు టంచులు చవిచూడాలంటే అందుకు మనముందు ఉన్న ఏకైక మార్గం స్వామి అయ్యప్ప మండలదీక్షే.


## ఆద్యంతం భక్తిపారవశ్యమే

శబరిమలై యాత్ర ఆద్యంతం భక్తి పారవశ్యమే. లక్షలాది మంది భక్తులు ఎరుమేలి అనే స్థలికి చేరుకుంటారు. అక్కడ పేటతుల్లిఅడివావరు స్వామి, పేటశాస్త్రీలను దర్శించుకుని ఆ తరువాత స్వామి సన్నిధానం చేరుతారు. పంపానది నుంచి బయలుదేరి ఇరుముడి మోసుకుంటూ కొండ అంచున ఉన్న అప్పాచిమేడుకు చేరుకుంటారు. అక్కడి నుంచి మరికొంత దూరం ప్రయాణం సాగిస్తే బహిరంగప్రదేశంలో శబరిపీఠం కనిపిస్తుంది. దీన్నే శ్రీరాముని కోసం శబరి నిరీక్షించిన ప్రదేశంగా చెబుతుంటారు. పంపానదికి, సన్నిధానానికీ మధ్య ఉన్న శరంగుత్తి అల్‌కు భక్తులు చేరుకుంటారు. అక్కడ ఉంచుతారు. ఆ తరువాత సన్నిధానం చేరుకుని అయ్యప్పస్వామిని దర్శించుకుంటారు.



## 'అద్వైత' మలై

అయ్యప్ప అవతారంలోనే ఒక విశిష్ఠత ఉంది. ఆయన హరిహరసుతుడు. శ్రీమన్నారాయణుడు మోహినీ అవతారంలో ఉండగా, శివకేశవులకు జన్మించిన వాడే స్వామి అయ్యప్ప. అందుకే ఈ పుణ్యక్షేత్రంలో హరిహర బేధం లేదు. అద్వైతానికి నిలువెత్తు కొండ శబరిమలై. కలియుగంలో ప్రత్యక్షదైవం తిరుమల వేంకటేశ్వరుని తరువాత అంతటి ప్రాచుర్యం పొందిన దైవం అయ్యప్పస్వామి. అయ్యప్ప దీక్షలోని కఠోర నియమాలు, చిత్తశుద్ధి, గురుభక్తి, ఆత్మనివేదన ఈ దీక్షలోని ప్రత్యేకతలు. 41 (మండల) రోజులపాటు ఈ దీక్ష కొనసాగుతుంది. పదునెట్టాంబడి (18 మెట్లు) ఎక్కి స్వామివారిని దర్శించుకోవడంతో దీక్ష ముగుస్తుంది. కఠోర దీక్ష ముగియగానే కలిగే మానసిక ఆనందం అంతా ఇంతా కాదు. మళ్ళీ ఎప్పుడు దీక్ష చేపడదామా, మళ్ళీ అయ్యప్పస్వామిని కనులారా చూస్తామా....' అంటూ పరితపిస్తుంటారు భక్తకోటి. ఇనుమును సూదంటురాయి (అయిస్కాంతం) ఆకర్షించిన రీతిలోనే అయ్యప్ప తన భక్తులను ఆకర్షిస్తుంటాడు. ఈ ఏడాది నవంబర్ 16 నుంచి జనవరి మూడు వరకు మండల దర్శనం, అటుపై జనవరి పది నుంచి మకర సంక్రాంతి వరకు మకరజ్యోతి దర్శనంగా పరిగణిస్తారు.



అవసరమయ్యే పదార్థాలను ఉంచుకుంటారు. కొబ్బరికాయను నేతితో నింపుతారు. ఈ నెయ్యి జ్ఞానానికి ప్రతీకగా చెప్పు కుంటారు. కొబ్బరికాయకు బిగించే కార్క్‌ను వైరాగ్యానికి చిహ్నంగా భావించి మూత పెడతారు. ఆపైన కాయకు ఆత్మఅనే లక్కతో సీల్ వేస్తారు. ఈ జ్ఞానమనే నెయ్యితోనే సన్నిధానంలో స్వామి అయ్యప్పకు అభిషేకం చేస్తారు. అంటే మనలోని జ్ఞానాన్ని సంపూర్ణంగా స్వామి అయ్యప్పకు నిండు మనసుతో అర్పించుకున్నట్లు భావించాలి. దీన్నే 'ఆత్మ నివేదన' మంటారు. స్వామి దీక్షలో పరమార్థం కూడా ఇదే. 'నేను' అన్న అహంభావంతో ఉన్న దేహం నుంచి జ్ఞానాన్ని వేరుచేసి దాన్ని అయ్యప్పకు కైంకర్యంచేయడంతో దేహంలోని అనేకానేక సందేహాలు పటాపంచలైపోతాయి. ఓ దివ్యజ్యోతి దర్శనమవుతుంది. అదే మకరజ్యోతి.

## భక్తుడే భగవంతుడు


దీక్షచేపట్టగానే 'నేను' అన్న భావన నశిస్తుంది. ఈ దేహానికి ఉన్న పేరు, ఈ దేహం ధరించే దుస్తులు, తినే అహారం, శారీరక సౌఖ్యాలు, ఆచారవ్యవహారాలు, దినచర్య... అన్నీ ఒకే ఒక్క దీక్షతో మారిపోతాయి. అందుకే దీక్ష పట్టగానే ఆ వ్యక్తి కి పేరు అంతర్ధానమై 'స్వామి' గానే పిలవబడుతుంటాడు. మమకారాన్ని విడిచిపెట్టి, స్వామి ఆకారాన్ని మనసులో ప్రతిష్ఠించుకోవడం ఏ క్షణాన మొదలవుతుందో అప్పుడే మానవుడు మాధవునిగా పరివర్తన చెందడం మొదలవుతుంది. ఈ పరిణామక్రమం పూర్తిఅయితే అప్పుడు భక్తునికీ భగవంతునికీ తేడా ఉండదు. అబేధ్యమే.... ఈ సత్యాన్ని చాటిచెప్పడానికే అయ్యప్పదీక్ష ప్రారంభమైంది. కులమతబేధాలులేని, తరమతబేధాలు లేని ఓ ఆధ్యాత్మిక ప్రపంచమే శబరిమలై.

## నవవిధ సేవలు

నవవిధ సేవలతో అయ్యప్పస్వామిని ప్రార్థిస్తుంటారు. శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, నమస్కారం, ధ్యానం, స్మృతం, ఆత్మనివేదనలతో అయ్యప్పని కొలుస్తుంటారు.

## ఇరుముడి

స్వామి దీక్షలో ఇరుముడికి విశిష్టత ఉంది. ఇందులో రెండు ముడులుంటాయి. ముందుఉన్న ముడిలో స్వామి అయ్యప్ప స్వరూపమైన ముద్ర, కొబ్బరికాయ, స్వామివారికి సమర్పించే వస్తువులు ఉంచుతారు. వెనుక ఉన్న ముడిలో యాత్రకు



## పదునెట్టాంబడి (18 మెట్లు)

స్వామి సన్నిధానంలో ఉండే 18 మెట్లును పరుశురాముడు నిర్మించాడని చెప్పుకుంటారు. అష్టదిక్పాలకులు ఎనిమిది మంది (ఇంద్రుడు, అగ్ని, యముడు, నైరుతు, వరణుడు, వాయువు, కుబేరుడు, ఈశాన్యుడు), రెండు యోగములు (కర్మయోగం, జ్ఞానయోగం), విద్య, అవిద్య, జ్ఞానం, అజ్ఞానానికి రూపాలుగా ఈ పద్దెనిమిది మెట్లను ఏర్పరచారు. సన్నిధానం చేరిన భక్తులు 18 మెట్లను ఎక్కేముందు కొబ్బరికాయను కొట్టి దర్శనం చేసుకుంటారు. ఆ తరువాత ఇరుముడులను గురుస్వామి సాయంతో విప్పి వాటిలో నెయ్యితో నింపిన కొబ్బరికాయలను కొట్టి ఆనెయ్యితోనే స్వామివారికి అభిషేకం చేస్తారు. అ తరువాత మాళిగ్గై పుత్రమ్మ వారి సన్నిధికి చేరుకుని ఆమె చుట్టూ కొబ్బరికాయలు దొర్లించి పసుపు, జాకెట్ ముక్కలను ఆమెకు మొక్కుబడిగా చెల్లించుకుంటారు.

ప్రతి ఏటా నవంబర్ మధ్య నుంచి జనవరి వరకు శబరిమలై భక్తకోటితో పులకించిపోతోంది. రెండున్నరమాసాల పాటు దేశంయావత్తు, మరీ ముఖ్యంగా దక్షిణభారతం శరణఘోషతో మారుమ్రోగిపోతుంటోంది.

ప్రతిరోజూ సుమారు ఐదారులక్షల మంది అయ్యప్ప భక్తులు పంపానదీ తీరం నుండి ఐదు కిలోమీటర్ల దూరం ఏత్తైన కొండ ప్రాంతంలో ప్రయాణంచేసి సన్నిధానం చేరుకుంటారు. అయ్యప్ప ఆలయానికి చేరుకోవాలంటే, పంపానది నుంచి సుమారు 4, 135 అడుగుల ఎత్తులో ఉన్న సన్నిధానంకు చేరాల్సిందే. ఈ మార్గమే మనోదౌర్బల్యాలనీ, శారీరక సౌఖ్యాలనీ మండించి బూడిద చేయగల దైవమార్గం. ఈ మార్గంలో ఎదురయ్యే కష్టాలే అ హరిహరసుతుడు పెట్టే పరీక్షలు. వీటిలో నెగ్గితే మోక్షమార్గం కళ్లెదుట కనబడుతుంది.





# వడ్డేపల్లి కవితా 'గోష్ఠి'

**తేది 9-1-2010, శనివారం, సా॥ 6.00 గం॥లకు**

లలిత గీతాలు... సినిమాలు... టెలీ సీరియళ్లకు స్క్రిప్టులు.. సినిగీతాలు..దర్శకత్వం.. నటన.. సాహిత్య పరిశోధన.. ఇలా బహుముఖ రంగల్లో సృజనపథం 2010 ✦ ఉత్సవం ✦ రేస్తూనే. కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ సిరిసిల్ల సిరివెలుగు. 1948లో సిరిసిల్ల లోని చేనేత కుటుంబంలో జన్మించిన వడ్డేపల్లి కృష్ణ జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డాక్టర్ సినారే సాహితీవేత్తల స్ఫూర్తితో కలంపట్టి శక్తివంతమైన రచనల్ని ఆవిష్కరించారు. అనేక అవార్డులు, సత్కారాలు పొందారు.

తెలుగు సాహిత్యంలో లలితగీతాల రచనలో డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ విశేషమైన కృషి చేశారు. సుమారు వేయి గీతాలను రచించారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఆయన రచించిన 600 గీతాలు ప్రసారమయ్యాయి. తెలుగులో లలితగీతాలు అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. 27 ప్రయివేట్ గీతాల 'ఆల్బమ్'లను వెలువరించారు. ప్రఖ్యాత గాయకులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల, ఎస్. జానకి, వాణిజయరాం, మనోచిత్ర తదితరులు ఆయన రచించిన గీతాలను పాడారు. ఆమ్రపాలి, రామారామం నృత్యనాటికలతో పాటు అనేక గేయనాటికలు రచించారు.

### చలనచిత్ర రంగంలో...

'నీ చూపులోన విరజాజివాన' పాటను మొట్టమొదట 'పిల్ల జమిందార్' చిత్రానికి వడ్డేపల్లి కృష్ణ రచించారు. అక్కినేని నటించిన ఈ చిత్రంలో ఆ పాట ప్రజాదరణ పొందింది. 'పెద్దరికం' చిత్రంలో 'ముద్దుల జానకి పెళ్లికి మబ్బులపల్లకి తేవలనే', భైరవద్వీపంలో 'అంబాశాంభవి భద్రరాజగమని' తదితర అనేక పాటలు పేరుతెచ్చాయి. వంద సినిమా పాటలు రచించారు. 'ఎక్కడికెళుతుందో మనసు' చిత్రానికి దర్శకత్వం వహించారు. భక్తకవి పోతన, భారతీయ సంస్కృతి టి.వి. సీరియళ్లకు రచన చేశారు. ప్రముఖ దర్శకుడు కె. రాఘవేందర్‌రావు దర్శకత్వం వహించిన టి.వి.సీరియల్ 'శ్రీ గురు రాఘవేంద్రస్వామి'కి రచన సహకారం అందించారు.

### డాక్టర్ వడ్డేపల్లి ప్రస్థానంలో పురస్కారాలు

వడ్డేపల్లి గేయవల్లి, బాలగేయాలు, పుస్తకాలకు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారాల్ని అందించింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి, మల్లాది రామకృష్ణ శాస్త్రి, డాక్టర్ సినారేల పేరిట ఉన్న రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారాలను పొందారు. అప్పటి ప్రధాని వాజ్‌పేయి, అప్పటి ముఖ్యమంత్రులు ఎన్.టి. రామారావు, ఎన్. జనార్ధన్ రెడ్డి, కె.విజయభాస్కర్ రెడ్డిల చేతులమీదుగా సత్కారాల్ని పొందారు. వేములవాడ దేవస్థానం 'గేయకిరీటి' బిరుదును అందించింది. అమెరికా తెలుగు అసోసియేషన్ 'లలితశ్రీ' బిరుదును ప్రదానం చేసింది. 2002, 2004 లలో అమెరికాలో జరిగిన తెలుగు మహాసభలో ఆయన పాల్గొన్నారు. అంతర్జాతీయ బాలల చిత్రోత్సవంలో క్రిటిక్స్‌జ్యూరీగా వ్యవహరించారు.

ఆకాశవాణిలో 1969లో ప్రసారమైన 'కనరా నీదేశం-వినరా సందేశం', 'వర్షించవె మేఘమా' అనే లలిత గీతాలతో ప్రారంభమైన డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ గేయరచనా ప్రస్థానం 2009 నాటికి 40 వసంతాలు పూర్తిచేసుకున్నది. టి.వి., సినీ, గీత రచయితగాని కీర్తిగావించి తెలుగులో లలిత గీతాలు అనే ప్రప్రథమ ప్రామాణిక పరిశోధనకూడా గావించింది.

# "వేణు" వినోదం



కరింనగర్ జిల్లా హుస్నాబాద్‌లో పుట్టి సిరిసిల్లలో పెరిగి తెలుగు చలన చిత్రంలో 'జై'తో సినీరంగానికి పరిచయమై అతిథి, కంత్రి, రణం, జగడం, కింగ్, ధైర్యం, మున్న ఖతర్‌నాక్ మొదలగు చిత్రాల్లో నటించిన జై వేణు కామెడి యుగంలో ప్రస్తుతం ఉర్రుతలుగిస్తున్నడు.

రండి మరి వేణుని మహాసభలో కలుసుకుందాం

**శనివారము, 9-01-2010, సాయంత్రం 6.00 గంటలకు,**

IN MEMORY OF

## Late Shri. Rachha Narayana



With Best Compliments from

# CITIZEN TRAVELS

- DOMESTIC & INTERNATIONAL AIR TICKET BOOKING
- RAIL TICKET BOOKING
- NEW PASSPORT CONSULTANTS
- TRAVEL INSURANCE CONSULTANTS

Advt.

## Prop. NARSING NARAYAN RACHHA

**Office : 110/2 &4, B.D.D. Bldg., S.S. Amrutwar Road, Worli, Mumbai -18.**

**Tel. : 2493 3195, 2498 3759,**

**Fax: 24918557.**

**Resi. : 9322271121, Mobile : 98690 84669**

**Email : citizentravels@gmail.com**

అందరికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు..

Wish You A Happy & Prosperous New Year



# శుభాభినందనలు



మా ఆత్మీయ మిత్రులు, దాదర్ శాఖలో నం.1 ఏజంట్ గా పేరు గాంచిన **'శ్రీ 'పిల్లమారపు గంగాధర్'** గారు **అమెరికాలో** జరగబోయే ప్రతిష్ఠాత్మకమైన **"మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (MDRT)"** సమావేశంలో పాల్గొనేందుకు అధికారిక అర్హత పొందినందుకు **జీవితబీమ దాదర్ శాఖ ఏజంట్స్ మిత్ర బృందం** తరపున ఆయనకు హృదయపూర్వ శుభాభినందనలు తెలుపుతున్నాము.

గత 11 సంవత్సరాలుగా బీమా రంగంలో ఉంటూ, అసంఖ్యాక పాలసీదారులకు ఎంతో విలువైన సేవలందిస్తూ, తెలుగు ప్రజల తలలో నాలుకగా ఉంటూ, సకాలంలో బీమా క్లెయిమ్‌లు జరిగేట్లు చూస్తూ, వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సేవే పరమధర్మంగా వ్యవహరిస్తూ, బీమా రంగంలో అంచెలంచెలుగా ఎదిగి ఈ నాడు **ఎమ్‌డీఆర్‌టీ** లో పాల్గొనేందుకు అర్హత పొందిన మా **'పీజీ గంగాధర్'** భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి మా సంస్థకు, తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలవాలని మనసారా ఆకాంక్షిస్తున్నాం.

LIC

**జీవితబీమ ఏజంట్స్ మిత్ర బృందం - దాదర్ శాఖ**


## పాలసీదారులకు మరియు శ్రేయోభిలాషులకు
## "2010" నూతన సంవత్సర శుభాకాంక్షలు...

**website :** www.pginvestus.com **just dial :** Gangadhar Pillamarapu **Mobile :** 9004039150

**PG INVESTMENT SHOP**

LIC

**CONSULTANT PROFILES :**

- Life Insurance
- General Insurance
- Tax Returns
- New Passport

**FLASH NEWS**

**Health Checkup Not Required**

Mediclaim Policy
Age upto 60 yrs Cashless, Maternity Cover

**FLASH NEWS**

**Pension Plan**

Decide your own retirement age. Invest now and retire wealth

**FLASH NEWS**

**Just Pay Rs. 496/-**

Insured
10 Lakhs Cover for one year

**Office :** B.D.D. Building No.94, Shop No.20, Ground Floor, Near Jamburi Maidan, Worli, Mumbai - 18. **E-mail:** pginvestus@yahoo.com